**విశాఖ క్రైం ప్రభాతవార్త:** విశాఖ సాగర తీరాన జంట మృతదేహాలు కలకలం రేపుతున్నాయి. ఈ నెల 11న రుషికొండ తీరానికి ఓ యువకుడి మృతదేహం కొట్టుకువచ్చిన సంఘటన మరవకముందే శుక్రవారం తెల్లవారు జామున ఓ యువతి మృతదేహం తిమ్మాపురం తీరానికి కొట్టుకు వచ్చింది. విశాఖ సాగర తీరాన యువతి యువకుల మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకురావడం చర్చనీయాంశంగా మారింది. వేర్వేరు ప్రదేశాల్లో ఈ రెండు మృతదేహాలు లభ్యం కాగా, వీరిద్దరికి మధ్య ఉన్న సంబంధం ఏమిటి అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే నంద్యాల ప్రాంతానికి చెందిన వెంకట్ రెడ్డి అనే 30 ఏళ్ల యువకుడు చదువు నిమిత్తం 4 సం.లు క్రితం విశాఖ వచ్చాడు. అనంతర కాలంలో అతడికి వారి కుటుంబానికి ఎలాంటిసంబంధాలు లేవని తెలుస్తోంది. ఉన్నత విద్య అభ్యసించడంలో భాగంగా నగరానికి వచ్చిన అతడు శుక్రవారం ఉదయం ఋషికొండ వద్ద సముద్ర తీరాన శవమై తేలాడు. ఇతడు మృతికి గల కారణాలు ఏమిటన్న విషయమై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇదిలా ఉండగా విజయనగరం జిల్లా తెర్లాం ప్రాంతానికి చెందిన దివ్య (25) అనే యువతి రుషికొండ వద్ద గల ఓ హాస్టల్లో ఉంటూ సివిల్ సర్వీసెస్‌కి ప్రిపేర్ అవుతోంది. అయితే ఆ యువతి మృతదేహం కూడా ఒడ్డుకు కొట్టుకువచ్చిఆతర్వాత లోనికి కొట్టుకుపోయింది.

≫2

గుంటూరు వార్త



# 15న పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య వేడుకలు

గుంటూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త ప్రతినిధి: 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈనెల 15న సోమవారం ఉదయం జరిగే వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు శాఖా మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధర్మాన ప్రసాదరావు జాతీయ పతాకావిష్కరణ చేస్తారని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం ప్రకటన జారీ చేశారు. గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో ఆరోజు ఉదయం 9.05 గంటలకు పోలీసు, ఎన్‌సిసి దళాలచే గౌరవ వందనం, అనంతరం మంత్రి ప్రసంగం, తదుపరి వివిధ ప్రభుత్వ శాఖలచే శకటాల ప్రదర్శన, ఉదయం 10.15 గంటల నుంచి విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఇదే వేదికపై విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికల ప్రదానం జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథులచే వివిధ స్టాల్స్ సందర్శన ఉంటుందన్నారు.

# కార్మికశాఖ ఆధ్వర్యంలో 'హర్‌ఘర్ తిరంగా'

గుంటూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర కార్మికశాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 'హర్‌ఘర్ తిరంగా' ప్రచారాన్ని నిర్వహించారు. కార్మికశాఖ తరపున శారదా నికేతన్‌ను సందర్శించారు.. ఈ సందర్భంగా జిల్లా జెసి జి.రాజకుమారి, శారదా నికేతన్‌ను సందర్శించి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. స్వాతంత్ర్య యోధుడు ఉన్నవ లక్ష్మీ నారాయణ ఆయన సతీమణి ఉన్నవ



లక్ష్మీబాయమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప కార్మిక కమిషనర్, సహాయ కార్మిక కమిషనర్, సహాయ కార్మిక అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.. అనంతరం కార్మిక శాఖ అధికారులు, సిబ్బంది అన్నదాన సత్రాన్ని సందర్శించి దేశభక్త దివంగత కొండా వెంకటప్పయ్య పంతులు విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం గాంధీ పార్కును సందర్శించారు. .హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం, అవగాహన , ప్రచార కార్యక్రమంలో వాసవీ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ వాణిజ్యసముదాయం వద్ద ర్యాలీ నిర్వహించారు. ఇతర వాణిజ్య కూడలిలో ప్రచార కార్యక్రమం చేపట్టినట్టు ఉపకార్మికశాఖ కమిషనర్ పి.శ్రీనివాస్ ప్రకటనలో పేర్కొన్నారు.

# జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

గుంటూరు రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్తః నగర శివారు పెదపలకలూరు విజ్ఞాన్ ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగాసోమవారం భారీ ర్యాలీ



జరిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు 500ల మీటర్ల జాతీయ జెండా చేతపట్టుకొని కళాశాల నుంచి గుజ్జనగుండ్ల కూడలి వరకు ర్యాలీ కొన సాగించారు. భారతమాతకు జై, వందేమాతరం అంటూ నినాదాలు చేసుకొంటూ ముందుకు సాగారు. కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ పాతూరి రాధిక, వి.అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం ఇది

గుంటూరు రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్తః ఈ రోజు మనందరం ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలమని గుంటూరు రూరల్ మండల జడ్పీటీసీ తుమ్మల



సుబ్బారావు అన్నారు. వారి త్యాగాలను వృధా కానివ్వకుండా మన దేశ ఉన్నతికి మన వంతు కృషిచేయాలని సూచించారు. దేశాన్ని గొప్పగా చూడాలని వారుకన్న కలలను మనందరం సాకారం చేయాలని కోరారు. గుంటూరు మండలం జొన్నలగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో శుక్రవారం 'ఆజాదీ కా అమృత్' మహోత్సవ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతకు జై, వందే మాతరం... అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మబ్బు శిరీష, ఉప సర్పంచ్ వంగా నవీన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర దుకాణానికి ఫోరం మొట్టికాయ

గుంటూరు లీగల్, ఆగస్టు 12, ప్రభాతవార్త : వినియోగదారుడికి కల్పించాల్సిన కనీస సౌకర్యం అందించకుండా,నిబంధనలకు విరుద్ధంగా క్యారీ బ్యాగుకు నగదు వసూలు చేసిన గుంటూరు నగరంలోని ప్రముఖ వస్త్ర దుకాణాన్ని గుంటూరు జిల్లా వినియోగదారుల ఫోరం తప్పుపట్టింది.కేసు వివరాల్లోకి వెళితే స్థానిక శ్రీనగర్,మెయిన్‌రోడ్డులో నివసించే న్యాయవాది పోతుగుంట్ల సాయి సూర్యతేజ 2019,మే 5 వ తేదిన లక్ష్మీపురం,మెయిన్‌రోడ్డులోని వెస్ట్‌సైడ్ షోరూమ్‌లో

**--కొనుగోలు దారునికి క్యారీ బ్యాగ్ ఉచితంగా ఇవ్వాల్సిందే**
**--జిల్లా వినియోగదారుల ఫోరం తీర్పు**

రూ.5,689ల విలువగల వస్త్రాలను కొనుగోలు చేశారు.అనంతరం వస్త్రాలకు తమ కంపెనీ లోగోతో ముద్ర వేసిన క్యారీ బ్యాగ్‌ను అందించి,దానికోసం రూ.10లు నగదు కూడా వసూలు చేశారు.లోగో వేసిన క్యారీ బ్యాగుకు వినియోగదారుల నుంచి నగదు వసూలు చేసే విషయమై స్టోర్ మేనేజర్‌ను న్యాయవాది తేజ ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం చెప్పలేదు.క్యారీ బ్యాగ్ తమ షోరూమ్ ఇవ్వదని కనీసం ఎక్కడా బోర్డు కూడా పెట్టకపోవడంతో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని తేజ అదే ఏడాది జూలై 9వ తేదిన,షోరూం స్టోర్ మేనేజర్‌తో పాటు,ముంబై,బాంద్రాల్లోని ప్రధాన కార్యాలయం సీఈఓ లపై జిల్లా వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశారు.కేసు విచారించి ఫోరం అధ్యక్షులు తాడికొండ సునీత,సభ్యులు కుమ్మమూరు విజయలక్ష్మి,గుంటకల పున్నారెడ్డి స్టోర్ వ్యవహారశైలిని తప్పుపట్టారు.ఇకపై షోరూం లోగోతో వినియోగదారులకు ఉచితంగా క్యారీ బ్యాగులు అందజేయాలని,ఫిర్యాదుదారు తేజ నుండి క్యారీ బ్యాగ్ కోసం వసూలు చేసిన రూ.10లతో పాటు రూ.6000లు మానసిక క్షోభకు ,మరో రూ.3000లు ఖర్చులతో కలిపి ఆరు వారాల్లోగా చెల్లించాలని ఆదేశించారు.

# నేడు 'జాతీయ పతాకంతో సెల్ఫీ'



గుంటూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఆగస్టు 1 నుంచి 15 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు తెలిపారు.. ఆగస్టు13న జాతీయ పతాకంతో సెల్ఫీ తీసుకుని ఆ ఫొటోను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.హర్‌ఘర్‌తిరంగా.కామ్ లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.. జిల్లాలోని ప్రతి ఒక్కరూ జాతీయ పతాకంతో సెల్ఫీ తీసుకని ఫొటోను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# రెవెన్యూ సేవలను విస్తృతం చేయాలి

గుంటూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన సేవలు, అర్జీల పరిష్కారం, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు తదితర అంశాలు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు క్షేత్రస్థాయిలోని అధికారులు, సిబ్బంది పనిచేసేలా మండలస్థాయి , డివిజన్‌స్థాయిలోని రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జెసి జి.రాజకుమారి అధికారులకు సూచించారు.. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ హాలులో రెవెన్యూ అంశాలు, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై జెసి రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ నిధి మీనా తో కలిసి తహశీల్దార్లు, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలోని అధికారులకు వర్క్ షాప్ నిర్వహించారు.. ఈసందర్భంగా జెసి మాట్లాడారు.. హౌసింగ్ అవుట్ రీచ్ కార్యక్రమానికి సంబంధించి పేదలందరికీ ఇళ్లస్థలాలు పథకం ద్వారా స్థలాలు కేటాయించిన వారికి ఈకెవైసి పురోగతిపై నిర్దేశించిన ఫార్మాట్‌లో ప్రతి శనివారం ఆన్‌లైన్‌లో నివేదిక అందించాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలితా, డిప్యూటీ కలెక్టర్ సాయిశ్రీ, కలెక్టరేట్ ఎఇ పూర్ణచంద్రరావు, తెనాలి, గుంటూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, రెవెన్యూ డివిజన్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.




# రైఫిల్ షూటింగ్‌లో ఎస్ఆర్ఎం విద్యార్థినికి పతకాలు



మంగళగిరి, ఆగస్టు 12, ప్రభాతవార్త : నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటిలో నిర్వహించిన 22వ రాష్ట్రస్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థిని తుమ్మల భువిత విశేషమైన ప్రతిభను కనబరిచింది. వరుసగా సీనియర్,జూనియర్ యూత్ కేటగిరిల్లో జరిగిన 10మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీల్లో మొదటి స్థానాన్ని కైవశం చేసుకొని 3బంగారు పతకాలు దక్కించుకుంది.ఆయా వివరాలను యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ వెల్లడించింది.ఈనెల 4నుంచి 7వరకు సెంట్రల్ యూనివర్సిటీలో ఈ పోటీలు జరిగాయి. ఆంధ్ర ప్రదేశ్ నుంచి పోటీలకు సుమారు వందమందికి పైగా హాజరయ్యారు.ఎపీ ఎస్ఆర్ఎం నుంచి పోటీల్లో పాల్గొన్న భువిత వరుసగా మూడు గోల్డు మెడల్స్ కైవశం చేసుకొని నిర్వాహకుల్ని విస్మయానికి గురిచేసింది.గతంలో వివిధప్రాంతాల్లో జరిగిన రాష్ట్ర,జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో పాల్గొన్న భువిత రెండుసార్లు స్వర్ణాలను దక్కించు కుంది.విజయవాడలోని ఇండియన్ అకాడమి ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ కోచ్ సుబ్రహ్మణ్యేశ్వరరావు దగ్గర భువిత షూటింగ్ మెళకువలు నేర్చుకున్నట్లు ఆమె తండ్రి తుమ్మల జగదీష్ పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి పోటీల్లో వరుసగా మూడు గోల్డు మెడల్స్ సొంతం చేసుకున్న భువిత ప్రతిభను యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్,వైస్ చాన్సలర్ ఆచార్య వజ్జా సాంబశివరావు,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ లు ప్రశంసించారు.భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆశీర్వదించారు.

# జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలకు విశేష స్పందన

గుంటూరు స్పోర్ట్స్, ఆగస్టు 12, ప్రభాతవార్త : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో స్థానిక ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సింథటిక్ ట్రాక్‌లో నిర్వహించిన జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలకు విశేష స్పందన లభించింది.తొలుత ఈ ఎంపికలకు ఏఎన్‌యు డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జాన్సన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించి మాట్లాడుతూ క్రీడాకారుల్లో



నైపుణ్యం పెరగాలంటే ఈ పోటీల్లో పాల్గొనాలని,క్రీడాకారునిలో దాగిఉన్న నైపుణ్యం వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు చాలా ముఖ్యమన్నారు.జిల్లా నలుమూలల నుంచి దాదాపు 150మంది క్రీడాకారులు అండర్-14,16,18,20బాలబాలికల విభాగాల్లో పాల్గొన్నారని తెలిపారు.ఈ ఎంపికల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపికచేసి ఈనెల 26నుంచి 28వ తేది వరకు జరిగే ఏపి స్టేట్ జూనియర్ అంతర్ జిల్లాల అథ్లెటిక్ పోటీలకు పంపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని క్రీడాకారులు ఏఎన్‌యులోని సింథటిక్ ట్రాక్‌లో ఎంపికలు జరగడంతో అథ్లెట్స్ ఎంతో సంతోషాన్ని వ్యక్తంచేశారు.ఈ అవకాశానిన కల్పించిన ఏఎన్‌యు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధికారులకు జిల్లా అథ్లెటిక్స్ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

**--ఏఎంజి సాధినేని క్రీడాకారుల హవా**

జిల్లా అథ్లెటిక్స్ ఎంపికల్లో ఏఎంజి హైస్కూల్,చిలకలూరి పేట,సాధినేని చౌదరయ్య స్కూల్ విద్యార్థులు పలు పతకాలు యూ/14,16విభాగాల్లో సాధించారు.కేఎల్‌యు విద్యార్థులు,కోచ్ రవి అథ్లెటిక్స్ యూ/18,యూ/20 విభాగాల్లో ముందంజలో ఉన్నారు.అనంతరం డాక్టర్ పి.జాన్సన్,డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్,ఏఎన్‌యు వారు గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం చైర్మన్ జి.శేషయ్య,కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్,అథ్లెటిక్స్ కోచ్‌లు కె.రవికుమార్,కె.శరత్‌చంద్ర(నాని) మోహన్,తిరుపతిరావు,కె.రాజు,పి,ఆనంద్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# కుమార్ పంప్స్ అధినేత సుబ్రహ్మణ్యంకు ఘనసత్కారం

తెనాలి, ఆగస్టు 12, ప్రభాతవార్త: ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాదాత, వితరణ శీలి, పట్టణ ప్రముఖులు కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యంను శుక్రవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తదితరులు అమరవీరుల



కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న మంత్రి నాగార్జున, ఎమ్మెల్యే శివకుమార్

సంస్మరణ వేడుకలో ఘనంగా సత్కరించారు.. వివిధ సేవా సంస్థల్లో విశిష్ట సేవలందించిన పట్టణ ప్రముఖులను క్విట్ ఇండియా ఉద్యమం 80వ మహోత్సవంలో భాగంగా ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథులుగా మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, తెనాలి సబ్‌కలెక్టర్ నిధి మీనా, తెనాలి డిఎస్పీ స్రవంతి రాయ్ పాల్గొని కుమార్ పంప్స్ అధినేత సుబ్రహ్మణ్యంను దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించి సేవా పురస్కారం అందజేశారు.. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్లు మాలేపాటి హరి, గుంటూరు కోటేశ్వరరావు, కమిషనర్ జస్వంతరావు, అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, పలువురు కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రభాత వార్త

స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాచర్ల, పిడుగురాళ్ల, ప్రత్తిపాడు, సత్తెనపల్లి,
పెదకూరపాడు, పెదకాకాని, ఆచార్య నాగార్జున వర్సిటీ
దుగ్గిరాల, నిజాంపట్నం, చెరుకుపల్లి, మేడికొండూరు, చేబ్రోలు

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు

'వార్త' యూనిట్ కార్యాలయము
NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు
ఫోన్ : 9848171767

# ఆదునికి సమాజంలో మానవత్వం మంట గలిసింది

**-అభం-సుభం తెలియిని చిన్నారి డ్రైనేజిలో ప్రత్యక్ష్యం -తల్లి ఒడిలో ఉండాల్సిన చిన్నారి మురుగు కాల్వలో...**

**బాపట్లరూరల్, ఆగస్టు12, ప్రభాతవార్త:** సమాజంలో రోజురోజుకు మానవత్వం మంట కలిసి పోతుంది. బంధాలు, బందుత్వాలు, పేగు బందాలు అన్ని అదునిక సమాజంలో కనుమరుగవుతున్నాయి,, తల్లి ఒడిలో ఉండాల్సి న అభం-సుభం తెలియని చిన్నారి మురుగు కాల్వలో దర్శనమిచ్చింది. నవమాసాలు మోసినా అ తల్లికి మనస్సు కరగలేదు అ తల్లికి ఎంత కష్టం వచ్చిందో కడుపున పుట్టిన బిడ్డను ఎవ్వరికి తెలియకుండా వదిలించుకోవాలనే దురుద్ధేశ్యంతో పసి బిడ్డను మురుగు కాల్వలో వదిలేసింది. మండల పరిదిలోని జమ్ములపాలెం గ్రామంలో గల పోలేరమ్మ దేవాలయం ఎదురుగా ఉన్న డ్రైనేజిలో గురువారం ఉదయం పసి బాలుని ఏడుపు వినిపించటంతో కుర్రా సాంబశివరావు అనే గ్రామస్థుడు పరిశీలించగా డ్రైనేజిలో పసి బిడ్డ ఎడుపు వినిపించింది. వెంటనే డ్రైనేజి పై ఉన్న బండను తొలగించి చూడగా రోజుల పసి కందు కనిపించడంతో గ్రామస్థులు అచ్చర్యానికి గురైయ్యారు. చిన్నారిని బయటకు తీసి శు భ్రపరిచి ఎఎన్ఎంకు సమాచారం అందించారు. ఎఎన్ఎం నరసమ్మ అంగన్‌వాడీ సూపర్ వైజర్‌కు వై, రాహుల్, హెల్పర్ ప్రయాంక, సచివాలయ మహిళా పోలీసుకు తెలియజేసారు., అనంతరం బాలుడిని కుర్రా సాంబశివరావు సహాకారంతో ఏరియా వైద్యశాలకు తరలించి వైద్య పరిక్షలు నిర్వహించారు. ఏరియా వైద్యశాల సూపర్నిడెంట్ బాలుడిని పరిశీలించి పిల్లల వైద్యనిపుణులైన రసూల్ అద్వర్యంలో చిన్నారికి ఫస్ట్ ఎయిడ్ టీకా వేశారు. బాలుని అరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆయన తెలిపారు.



మురుగు కాల్వలో పడవేసిన పసి బిడ్డ

# డ్రైయిన్‌లో పడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గల్లంతు

**కర్లపాలెం, ఆగస్టు12, ప్రభాతవార్త:** తన బాబాయ్ వాళ్ళని కలవడానికి వెళ్లి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గల్లంతైన సంఘటన కర్లపాలెం మండలం గణపవరం పంచాయితీ చిన్న పులుగువారిపాలెంలో శుక్రవారం జరిగింది. స్థానికుల కధనం మేరకు చిన్న పులుగువారిపాలెం కు చెందిన అక్కల రాజేష్‌రెడ్డి(29) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు, గురువారం స్నేహితుని వివాహ వేడుకలకు వచ్చి రోయ్యల చేరువు వద్ద ఉంటున్న తన బాబాయిను కలవడానికి వెలుతుండగా మద్యలో ఉన్న తుంగభద్ర కాలువను పడవపై దాటుతుండగా నీళ్ళ వేగానికి ప్రమాదవశాత్తు పడవ బోల్తా పడటంతో రాజేష్‌రెడ్డి నీటిలో గలంతైయ్యాడు., ఈ విషయం తెలుసుకున్న రోయ్యల చెరువు కాపలా దారుడు కుటుంబీకులకు సమాచారం అందించగా అందరూ అక్కడికి వచ్చి జాలర్ల ద్వారా నీటిలో వేతికినీ ఆచూకి లబించలేదు, అనంతరం కర్లపాలెం పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించటంతో ఎస్ఐ శివయ్య సంఘటనా స్ధలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గల్లంతైన యువకుడి అచూకి కోసం వలలు వేసి వేతకాలని సూచించారు. మొత్తం మీద ఈ సంఘటనతో గ్రామంలో విషాద చాయలుఅలుముకున్నాయి, వార్డు నెంబర్ పులుగు నాగరాజురెడ్డి సంఘటనా స్థలం వద్ద ఉండి గాలింపు చర్యలు చెపడుతున్నారు. గల్లంతైన యువకుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగినా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు, గత కొన్ని సంవత్స రాల క్రితం రాజేష్‌రెడ్డి తండ్రి కూడా మృతి చెందాడు ప్రస్తుతం ఆ కుంటుంబాని న పోషించేవారు లేక కుటుంబం అల్ల కల్లోమయిందని స్థానికులు వాపోతున్నారు.



డ్రైయిన్‌లో గల్లంతైన అక్కల రాజేష్‌రెడ్డి

# 75వసంతాల స్వాతంత్ర్యమహోత్సవ ర్యాలీ

**యడ్లపాడు, అగస్టు 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్ధినీ, విద్యార్థులందరూ మరియు ఉపాధ్యాయులు జాతీయ జండాలను చేతబట్టుకొని భారత్ మాతకీ జై లీడ్ ఇండియా జాతీయ నాయకుల పేర్లను స్మరించుకుంటూ వీధులలో ర్యాలీ



ఉన్నవ గ్రామంలో పాఠశాల విద్యార్థులు 25మీటర్ల జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీ

నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్ధినీ విద్యార్థులు భారతదేశ అకారంలో అసీనులవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పమ్మి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలంగా స్వేచ్ఛ మరియు స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నామని, వాటిని మనం కాపాడు కోవడానికి ప్రతి ఒక్కరూ నిస్వార్ధంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి తోకల రాఘవయ్య, షేక్ మాభుసుభాని, వైస్ ప్రెసిడెంట్ శివప్రసాదు, అలోకం లక్ష్మీనారాయణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మీరావలి, నంబూరి శివరామకృష్ణయ్య, పిఎస్ గోనుగుంట్ల సురేష్, ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అసిస్టెంట్ అంకూరి సుశీల మరియు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

..ఉన్నవ గ్రామంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులు అజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్ధినీ, విద్యార్థులు గ్రామంలో 25మీటర్ల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్ధానిక ఎస్సై పి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పంచాయితీలకు జాతీయ పతాకాల పంపిణీ

**యడ్లపాడు, అగస్టు 12, ప్రభాతవార్త :** అజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అన్ని పంచాయతీలకు జాతీయ పతాకాల పంపిణీ చేయటం జరిగిందని ఎంపీడివో హనుమారెడ్డి



సచివాలయ సిబ్బందికి జాతీయ పతాకాలను అందజేస్తున్న ఎంపీడివో హనుమారెడ్డి

తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ అయా పంచాయితీల పంచాయితీ కార్యదర్శులకు అరు వేల పతాకాలను అందజేయటం జరిగిందని, వీరు ప్రతి గ్రామంలో ఉన్న గృహాలకు వాలంటీర్ల సహకారంతో అందజేయటం పతాకాల పంపిణీ చేయటం జరుగుతుందన్నారు.

# యువ సంఘర్షణ యాత్రకు ఘన స్వాగతం

**దుర్గి, ఆగస్టు 12, ప్రభాతవార్త,** భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో బయలుదేరిన యువ సంఘర్షణ యాత్రకు దుర్గి లో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా , నిరుద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా బిజెపి పార్టీ తిరుపతి నుండి బయలు దేరిన యువ సంఘర్షణ యాత్ర వాహనానికి శుక్రవారం స్ధానిక పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వంశీ కృష్ణ సారధ్యంలో డిల్లీ వరకు ఈ యాత్ర సాగనుంది. ఈ సంధర్బంగా వంశీ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరుక విధానాలను ఎండ గడుతూ సంక్షేమ పథకాలపై అవగహన కల్పిస్తూ ప్రజలను చైతన్యం పరుస్తునామన్నారు. ఎందరో మహనుభావుల త్యాగాల వలనే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని వచ్చిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సంధర్బంగా కేంద్ర ప్రభుత్వం ఆజాద్ అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. రానున్న కాలంలో బిజెపి పార్టీకి అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. బిజెపి మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో ప్రచార రధానికి స్వాగతం పలికిన వారిలో బిజెపి నాయకులు జక్కా సీతారామయ్య, వారణాసి నాగేశ్వరరావు, ఆకుల పవన్, బొల్లెద్దుల దీనయ్య, తదితరులు ఉన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# వరద మరింత పెరిగే అవకాశం ఉంది...

## లంకవాసులు అప్రమత్తంగా ఉండాలి..

**కొల్లిపర, అగస్టు 12 ప్రభాతవార్త:** ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు 4 లక్షల క్యూసెక్కులు నీటిని విడుదల చేయటంతో కృష్ణానదికి వరద మరింత పెరిగే అవకాశం ఉందని, కావున లంకవాసులు



కృష్ణానదిని ఉదృతిని పరిశీలిస్తున్న మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, టీడీపీ నేతలు

అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం నదికి వరద ఉదృతి పెరగటంతో మండలంలోని అన్నవరం లంక గ్రామాన్ని పర్యటించారు. వరద ఉదృతి పరిశీలించి లంక గ్రామాల ప్రజలు తగిన జాగత్రగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగా సాంబిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు బొంతు చంద్రిక, పందిపాటి నల్లయ్య, తోడేటి దాసు, టి. రమేష్. రవి, కౌసల్యారావు, విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పరిశుభ్రతే జగనన్న స్వచ్ఛ సంకల్పం ధ్యేయం

**కొల్లివర, అగష్టు 12 ప్రభాతవార్త:** గ్రామాల పరిశుభ్రతే జగనన్న స్వచ్ఛ సంకల్పం ధ్యేయమని ఎంపిపి భీమవి వరపు పద్మావతి అన్నారు. శుక్ర వారం స్ధానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న స్వచ్ఛ సంకల్ప రిక్షాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పంను అత్యంత ప్రాధాన్యత కార్యక్రమంగా పరిగణించి దానిపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలు ఇళ్ళల్లో తాము సేకరించే చెత్తను తడి చెత్త, పొడిచెత్తగా వేరు చేసి నిత్యం ఇంటి వద్దకు వచ్చే పారిశుద్యం కార్మికులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సమతావాణి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# హేరిటేజ్ వాక్ నిర్వహించిన సెయింట్‌జాన్స్ విద్యార్థులు

**కారంపూడి, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా సెయింట్‌జాన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు శుక్రవారం హెరిటేజ్ వాక్ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో విద్యార్థిని, విద్యార్థులు నృత్యాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిఐ దార్ల విజయ్‌కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించి 75సం॥ అయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పింగళి వెంకయ్య జయంతిని ఆగస్టు 2 నుంచి 15వ తేది వరకు జరుపుకోవాలని, ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగురవేయాలన్న పిలుపు మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ సిస్టర్ యాని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# వీర్లంకమ్మకు శ్రావణమాస పూజలు

**కారంపూడి, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పల్నాటి ప్రజల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే తల్లి వీర్లంకమ్మకు శుక్రవారం శ్రావణమాస పూజలు ఘనంగా జరిగాయి. ప్రతి ఏడాది వీర్లంకమ్మకు పట్టణంలోని వివిధ సామాజిక వర్గాలు బోనాలు సమర్పించటం ఆనవాయితీ. అందులో భాగంగా పట్టణంలోని వివిధ సామాజిక వర్గాలు అమ్మవారికి కుంకుమ బండ్లు కట్టి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సానుకూలంగా పడి పంటలు పండి వ్యాపారాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. వీర్లంకమ్మ దేవాలయం భక్తులతో కిక్కిరిసింది. శ్రావణ శుక్రవారం కావటంతో ఉదయం నుంచే మహిళలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవస్థాన అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**నగరం, ఆగస్ట్ 12, ప్రభాతవార్త;** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎంపి మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని పెద్దవరం గ్రామంలో గడప గడపకు కార్యక్రమములో ఎంపి మోపిదేవి గ్రామంలోని అన్ని వీధులు తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్న సచివాలయంలో



గడప గడప కార్యక్రమంలో ఎంపి మోపిదేవి

వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏదైన సమస్య ఉంటే ప్రభుత్వ కార్యలయాల చుట్టూ తిరిగే రోజులు పోయాయన్నారు. ఏ గ్రామంలో సమస్య ఆ గ్రామంలో తీర్చే ఉద్దేశ్యముతోనే గ్రామ సచివాలయాలు ఏర్పటు చేయబడ్డాయని తెలిపారు. సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని లేనియడల శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మోపిదేవి ప్రతి ఇంటి వద్ద సమస్యలు తెలుసుకుని నవరత్నాల ద్వారా పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు తప్పనిసరిగా అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో మోపిదేవి పర్యటనకు మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో ఎంపిపి చింతల శ్రీక్రిష్ణయ్య, జెడ్‌పిటిసి సభ్యురాలు ,వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్‌లో అబెట్ అక్రిడిటేషన్ ప్రాసెస్‌పై అవేర్‌నెస్ ప్రోగ్రాం

**చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 12, ప్రభాతవార్త:** మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్డుమెంట్ ఆఫ్ ఐక్యఏసీ ఆధ్వర్యంలో అబెట్(అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్



అవగాహన సదస్సులో పాల్గొన్న అతిథులు, విద్యాసంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య, పార్లమెంట్ సభ్యుడు శ్రీకృష్ణదేవరాయలు

ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ) అక్రిడిటేషన్ ప్రాసెస్‌పై శుక్రవారం అవేర్‌నెస్ ప్రొగ్రామ్‌ను నిర్వహించామని వర్సిటీ వీసి పి. నాగభూషణం తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కళసలింగం యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ శశి ఆనంద్ శ్రీధరణ్ మాట్లాడుతూ అబెట్ అక్రిడిటేషన్ ఉన్న యూనివర్సిటీలకు ఎప్పటికప్పుడు సెల్ఫ్ అసెస్‌మెంట్‌తో పాటు కంటిన్యూస్ ఇంప్రూవ్‌మెంట్ ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా విదేశాలలో ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు బాగా పెరుగుతాయని తెలియజేశారు. వీటితో పాటు విదేశాలలో ఉన్న యూనివర్సిటీలతో విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్, అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, రిజిస్ట్రార్ ఎంఎస్ రగునాథన్, ఐక్యూఏసీ సిబ్బంది, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రమాణాలను పెంచాలి

## - మండల విద్యాశాఖాధికారి శోభాచంద్

**పొన్నూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, విద్యార్థులకు జగనన్న విద్యా కిట్ల పంపిణీ, మధ్యాహ్నభోజన పథకం తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని వండి వడ్డించాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రధానోపాధ్యాయురాలు వివరాలను వివరించారు.



# ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి

## --పిన్సిపల్ సెక్రటరీ అగ్రికల్చర్ పూనం మాలకొండయ్య

**పొన్నూరు. అగస్టు 12 ప్రభాతవార్త:** ప్రతి యొక్క రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని.. చేయించుకున్నాక తప్పనిసరిగా వేలిముద్రవేసి విఏఏ దగ్గర రశీదు పొందాలని ప్రిన్సి పల్ సెక్రటరీ అగ్రికల్చర్ పూనం మాలకొండయ్య అన్నారు. శుక్రవారం పొన్నూరు మండలంలోని



రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన పిన్సి పల్ సెక్రటరీ అగ్రికల్చర్ పూనం మాలకొండయ్య

వెల్లటూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని అగ్రికల్చర్ కమీషనర్ హరికిరణ్, సీడ్ కార్పోరేషన్ డిఎం ప్రసాద్, జె. బి. ఏ, ఆర్‌బికె శ్రీధర్, ఇతర అధికారులు సందర్శించి సమస్యలు పరిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ అనంతరం ప్రతి ఒక్క రైతు మట్టి పరీక్షలు చేయించుకుని మట్టి పరీక్ష ఫలితాల కార్డును తీసుకోవాలని సూచించారు. రబీ జీజన్ లో వేసే పంట రకాలు కొత్తవి కావలసిన వారు విఏఏ లను సంప్రదించిన యెడల కొత్త వంగడాలు మీకు పరఫరా చేయటం జరుగుతుందన్నారు.

# భయం గుప్పెట్లో లంక గ్రామాలు

**కొల్లిపర, అగష్టు 12 ప్రభాతవార్త:** ఎగువున కురుస్తున్న వర్షా లకు జలాశయాలన్నీ నిండటంతో దాదాపు 4 లక్షల క్యూసెక్కులు నీటిని దిగువకు వదలటంతో కొల్లిపర మండలంలోని కరకట్ట దిగువన ఉన్న పంట పొలాల్లోకి నీరు చేరింది. కొన్ని పల్లపు ప్రాంతాలలో వేసిన పంటలు నీట మునిగాయి. .కొందరు రైతులు ముందస్తుగానే నదికి నీరొస్తు దన్న ప్రకటన వినగానే విద్యుత్ మోటార్లు సురక్షిత ప్రాంతాలకు తరలించారు...కొల్లిపర మండలంలోని అత్తలూరివారిపాలెం, వల్లభాపురం, మున్నంగి, పిడపర్తిపాలెం, కొల్లిపర, హనుమాన్ పాలెం, అన్నవరం గ్రామాల పరిధిలో కరకట్ట దిగువన ఉన్న భూముల్లో, కృష్ణానదికి ఒడ్డున ఉన్న అన్నవరం లంక, కొత్తూరు లంక, బొమ్మువానిపాలెం గ్రామాల పరిధిలో ఉన్న భూముల్లో రైతులు ఎక్కువుగా అరటి, పసుపు, కంద, మొక్క జొన్న పంటలు సాగు చేసారు. పెట్టుబడులు కూడా భారీ స్థాయిలో పెట్టారు. తీరా పంటలు వేసిన రెండు నెలలకు కృష్ణానదికి వరదలు రావటంతో అవి నీట మునిగి వేసిన పంటలు నష్టపోతాయోమోనని రైతులు ఆందోళనలో ఉన్నారు. ఇప్పటికే పల్లపు ప్రంతాలలో సాగు చేసిన పంటలు నీటమునగటంతో రైతులు లబోదిబో మంటున్నారు. అప్పులు చేసి మరీ వ్యవసాయం చేసామని..పంటలు నష్టపోతే మా బ్రతుకులు రోడ్డున పడతాయని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాయాధికారి వెంకట్రావు మండలంలోని కరకట్ట దిగువన నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు.. రైతుల నుండి వివరాలు సేకరించారు. ఎంపిడిఓ పి. శ్రీనివాసులు, స్థానిక నేతలు భీమవరపు సంజీవరెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డిలతో కొత్తూరులంక, బొమ్మువాని పాలెం, అన్నవరం లంక గ్రామాల్లో వరద ఉదృతిని పరిశీలించారు.





లంక గ్రామాల నుంచి పడవపై ప్రయాణిస్తున్న కూలీలు, వరద ఉదృతిని పరిశీలిస్తున్న ఎంపిడిఓ శ్రీనివాసులు, స్థానిక నేతలు భీమవరపు సంజీవరెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డి తదితరులు

**లంక వాసులను అప్రమత్తం చేయాలి-తహశీల్దార్ నాంచారయ్య**

కృష్ణానదికి వరద రావటంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ నాంచారయ్య విఆర్ఓలు, క్రింది స్ధాయి సిబ్బందితో రెవిన్యూ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. లంక వాసులను అప్రమత్తం చేయాలన్నారు. లంక వాసులకు అందుబాటులో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు వరద ఉదృతిని పరిశీలిస్తూ లంక వాసులకు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కృష్ణానది వరద పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుకుంటున్నారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలన్నారు.

# వైకాపా ఎంపీ, ఎమ్మెల్యేలపై టిడిపి నీచమైన కుట్రలు మానుకోవాలి

## -ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ప్రజా క్షేత్రంలో విజయం సాధించలేని టిడిపి ప్రజలు తిరస్కరించిఓడించిన నాయకులు ప్రజా రంజక పాలన చేస్తున్న ప్రభుత్వం పై అధికార వైకాపా ఎంపీ, ఎమ్మెల్యేల పై నీచమైనకుట్రలు మానుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం స్దానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సిఎం చంద్రబాబు, లోకేష్‌లు దమ్ము ఉంటే ఎంపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, పార్టీ నాయకులు

గోరంట్ల మాధవ్ ఒరిజనల్ వీడియోని బయల పెట్టాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి సవాల్ విసిరారు. ఎంపీ వీడియోను మార్ఫింగ్ చేసి లండన్ నుండి టిడిపి వెబ్ సైట్‌లో పెట్టారని అన్నారు. నిజంగా మహిళకు ఎంపీ వలన అన్యాయం జరిగితే ఆమె ఎందుకు పోలీస్‌లకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని కించ పరిచే విధంగా వీడియోలు పెట్టటం, మాట్లాడటం టిడిపికి అలవాటుగా మారిందన్నారు. స్దానికంగా టిడ్కో ఇల్లు డిసెంబర్ నెలలో లబ్దిదారులకు అందిస్తామన్నారు. వర్షాలు వచ్చిన సమయంలో అక్కడకు వెళ్లి నీళ్లు ఉన్నాయని ఫోటోలు దిగి అవాస్తవాలు మాట్లాడటం సరికాదని ఎమ్మెల్యే హితువు పలికారు. రాష్ట్రంలో రూ.1000 కోట్లతో రెండవ విడతరోడ్లు నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సచివాలయం, వాలంటీర్ల వ్యవస్దల ద్వారా ప్రజలకు ఎంతోమేలు జరుగుతుందని, కుల,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్‌గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సమావేశంలో నాయకులు అచ్చిశివకోటి, కారుమంచి మీరావలి, మాడిశెట్టి మోహన్‌తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆజాధికా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు సింధు స్కూల్ నందు వ్యాసరచన,వకృత్వం, దేశభక్తి గేయాలు, కలరింగ్ వంటిఅంశాలలో పోటీలు నిర్వహించారు.



విజేతాలకు బహుమతులు అందిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

వివరాలను జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథులుగా డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ నెల్లూరి రమేష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం గురించి విద్యార్థులకు తెలిపారు. ఒక బలమైన ప్రణాళిక ఏర్పాటు చేసుకుని దాని సాధన కొరకుకృషి చేయాలని డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ నెల్లూరి రమేష్‌లు పిలుపునిచ్చారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, మోమెంటోస్, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలను తెలిపే చరిత్ర పుస్తకాలు బహుమతులుగా అందించారు. కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ రామకృష్ణ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు బత్తుల మురళి, శరత్‌బాబు, జివి రామాంజనేములు, శ్రీనివాసగుప్తా, సృజన, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఒకటవ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా వెంకటేశ్వర్లు

**నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** నరసరావుపేట ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా ఐ వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మర్యాదపూర్వకంగా సిఐ అశోక్‌కుమార్‌ను ఆయన కలిసారు. కాగా సాధారణ బదిలీల్లో భాగంగా వెంకటేశ్వర్లు చిలకలూరిపేట స్టేషన్ నుండి పట్టణ ఒకటవ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఈసందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో స్దానిక పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించటం జరిగిందన్నారు. జిల్లా కేంద్రమైన పట్టణానికి రావటం సంతోషంగా ఉందన్నారు. తమ పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు



ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో శాంతిభద్రతాల సంరక్షణకు, చట్టం అమలకు కృషి చేస్తామని ఎస్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఇక్కుర్రు సొసైటి నూతన ఛైర్మన్‌గా శ్రీనివాసరావు ప్రమాణం

**నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** మండలంలోని ఇక్కుర్రు సొసైటీ నూతన ఛైర్ పర్సన్‌గా కన్నెబోయిన శ్రీనివాసరావు ప్రమాణం చేసారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొనిమాట్లాడారు. రైతులకు సొసైటి అండగా నిలిచి మేలు



కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి, సొసైటి ఛైర్మన్ శ్రీనివాసరావు తదితరులు

చేయాలని సూచించారు. సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పాలనకు ప్రకృతి సైతం అనుకూలంగా మారి వరసుగా నాల్గవ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి సాగర్‌నుండి సాగునీరు రైతులకు విడుదల చేస్తున్నారని తెలిపారు. పుష్కలంగా పంటలు పండి రైతులతో పాటు రైతుకూలీలు సంతోషంగా ఉండాలని అకాంక్షించారు. గత మూడేళ్ల కాలంలో ప్రతి ఇంటికి రెండు నుండి మూడు సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందించిందని తెలిపారు. గ్రామాలకు ఫ్యామిలీ డాక్టర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని65 రకాల మందులు సైతం ఉచితంగా అందిస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. కార్యక్రమంలో నాయకులు మూరబోయిన శ్రీనివాసరావు, పొలిమేర వెంకటరెడ్డి,సొసైటి డైరెక్టర్లు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతి పాలన

## : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అవినీతి పాలన జరుగుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలోని 6వ వార్డు పరిధిలోని బాబాపేటలో టిడిపి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. దేశంలో ఇటువంటి ముఖ్యమంత్రి ఎక్కడా లేరన్నారు. దశలవారీగా మద్య నిషేధం చేస్తానని హామీ ఇచ్చి ఎందుకు చేయలేదన్నారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించాలంటే చంద్రబాబు



నాయుడును తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మానుకొండ శివప్రసాద్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త

పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# బ్లూ బెల్స్ హై స్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలు

**అచ్చంపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా స్థానిక బ్లూ బెల్స్ హైస్కూల్‌లో 75వ సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను శుక్రవారం నిర్వహించారు. బ్లూ బెల్స్ హైస్కూల్, విద్వాన్, జెడ్పీహెచ్‌ఎస్, ప్రగతి, గోల్డెన్ బర్డ్స్ స్కూల్స్ విద్యార్థులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం నుండి జెడ్పీహెచ్ స్కూల్ వరకు ఈ ర్యాలీ



కొనసాగింది. అనంతరం జెడ్పీహెచ్ స్కూల్‌లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గడప గడపలో జగన్ కాంతులు నింపారు

**నూజెండ్ల,ఆగస్టు12,ప్రభాతవార్త:** పేదలందరూ ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని, నవరత్నాలతో గడప గడపలో జగన్ కాంతులు నింపారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని రవ్వారం గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముందుగా గ్రామంలో నిర్మించిన వైఎస్సార్ క్లినిక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ పలకరించి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగ ం చేసుకోవాలని కోరారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకువస్తే పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలోని



సమస్యలను గ్రామంలోనే పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని ప్రజలు సేవలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మూడేళ్ళ పాలనలో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను కూడా నూరు శాతం అమలు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు మంచి చేసే సీఎం జగన్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. గతంలో ప్రభుత్వ పథకాలు అందాలంటే కమీషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న టీడీపీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. గ్రామంలోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే ఫండ్స్ ద్వారా గ్రామంలోని కోనేరును శుభ్రపరిచి ప్రజలకు నీళ్ళు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం. శ్రావణి నాగరాజు, ఎంపిటిసి కోటమ్మబాయి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, సొసైటీ ఛైర్‌పర స్న్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, కొమ్మిరిశెట్టి రామారావు, కంచర్ల బాబు, వంగూరి ప్రసాద్, ఆంజనేయులు, కాలువ రమణారెడ్డి, శ్రీను, వెంకటరెడ్డి, అంజిరెడ్డి, అంకిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వైకాపాలో చేరికలు.....**

మండలంలోని టి. అన్నవరం గ్రామంలో టీడీపీకి చెందిన పలు కుటుంబాలు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సమక్షంలో శుక్రవారం వైకాపాలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బొల్లా వైకాపా కండువాలు వేసి ఘనంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని చెప్పారు. గ్రామంలో, మండలంలో పార్టీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో వినుకొండ అభివృద్ధికి ఎమ్మెల్యే బొల్లా చేస్తున్న కృషికి ఆకర్షితులై వైకాపాలో చేరినట్లు పార్టీలో చేరిన వారు తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొండలరాయుని పాలెం గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠ......**

కొండలరాయుని పాలెం గ్రామంలో రేణుక అమ్మవారి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య అతిథిగా హాజరైన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరుపై ఉండాలని పాడిపంటలు వృద్ధి చెందాలని ప్రార్థించారు.

# రాష్ట్రంలో అసమర్ధ పాలనతో నిరుద్యోగం

**నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలనతో నిరుద్యోగం పెరిగిపోయిందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. శుక్రవారం స్దానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు రాకపోవడంతో యువత వలస బాట పట్టారని తెలిపారు. న్యాయం కోసం రోడ్డు ఎక్కిన వారిని పోలీసులు కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. వైకాపా పాలన పై యువత తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. లక్షలాది మంది యువతకు టిడిపి హయాంలో ఉపాధి కల్పించేందుకు అనేక కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిర్వాకం వలన 30 లక్షల ఉద్యోగాలు వెనక్కి పోయాయన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువ



రోజులు వైకాపా పార్టీ పాలన చేయలేరని, ప్రజలు బుద్ధి చెప్తారని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు.

# ఈశ్వర్ కళాశాల-ఐటిసిల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల, ఐటిసి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని మంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి, కార్యదర్శి కరీం, డైరెక్టర్ షరీఫ్‌లు నాయకత్వం వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు 200 మీటర్ల జాతీయ పతాకంతో చిలకలూరిపేట రోడ్డు నుండి పట్టణ ప్రధాన వీధుల్లో ర్యాలీ జరిపారు.బోలో జై భారతమాత అంటూ విద్యార్థులు నినదాలు చేసారు. ఛైర్మన్ మీరావలి మాట్లాడుతూ ఎందరో త్యాగధనులపోరాటాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, కాపాడుకునే బాధ్యత యువత పై ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్



నాగమల్లేశ్వరరావు, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

**నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** పార్లమెంట్ సమావేశాలలో యస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమలు చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు చింతిరాల మీరయ్య డిమాండ్ చేసారు. శుక్రవారం ఈ మేరకు నాయకులు జిల్లాజాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం



నాయకులు మాట్లాడుతూ వర్గీకరణపై గత 27సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. ఎన్నికలలో బిజెపి 100 రోజుల్లో యస్‌సి వర్గీకరణ అధికారంలోకి రాగానేచేస్తానని హామీ ఇవ్వటం జరిగిందని గుర్తు చేసారు. పాలకులు వర్గీకరణ పై చిత్తశుద్దిని నిరూపించుకోవాలని నాయకులు మీరయ్య డిమాండ్ చేసారు. కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌కుమార్, నాగేంద్రబాబు, రత్నగిరి, రామారావు,సాగర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ భవనం ప్రారంభం

**గురజాల,ఆగస్టు 12,ప్రభాతవార్త,** స్దానిక డివిజన్ కేంద్రమైన గురజాల పట్టణంలో గురజాల నియోజక వర్గ శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి శుక్రవారం గురజాల లో పర్యటించారు.దినిలో భాగంగా గురజాలలో పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ ,మరియు అతిధి భవనాలను అసంపూర్తిగా ఉన్న



పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాసు

భవనాలను జడ్ పి నిధులు 10లక్షల మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న భవనాలను శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి నిధులు కేటాయించి పూర్తి చేయించడం జరిగింది.శుక్రవారం పంచాయితీ రాజ్ భవనాలను ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ అధికారులు,వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**వినుకొండ,ఆగస్టు12,ప్రభాతవార్త:** స్థానిక శ్రీనివాసనగర్‌లోని శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి 36వ బ్రహ్మోత్సవ వేడుకలు అంగరంగం వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం 7.30 గంటలకు విశ్వక్షణ పూజ పుణ్య వాహనం అగ్ని ధ్యానము నిత్యహోమం, 10.30 గంటలకు స్వామివారి అపూర్వ రథోత్సవం పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు కుంభపూజ



మహాశాంతి హోమం, నీరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పండుగ

**వినుకొండ,ఆగస్టు12,ప్రభాతవార్త:**

అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు, అప్యాయతకు ప్రతీక రక్షాబంధన్ రాఖీ పండుగ అని మాజీ ఎమ్మెల్యే, తెదేపా జిల్లా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా వినుకొండ బ్రహ్మసమాజం మహిళా సోదరీమణులు జీ.వీ ఆంజనేయులు



స్వగృహంలో ఆయనకు రాఖీలు కట్టారు. మిఠాయిలు తినిపించి అనురాగాన్ని చాటుకున్నారు. మహిళా సోదరీమణుల ఆశీస్సులు జీ.వీ కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని ఆయన కుటుంబాన్ని దేవుడు చల్లాగా చూడాలని మహిళామణులు ఆకాంక్షించారు.

# తండావాసులకు చట్టాలపై అవగాహన

**బొల్లాపల్లి,ఆగస్టు12,ప్రభాతవార్త:** వినుకొండ మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఏ. తౌషిద్ హుసేన్ ఆదేశాల మేరకు మండలంలోని కేశవపేటతండా గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు న్యాయవాది చెన్నకేశవరెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు న్యాయవాదులు గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు.



ఉచిత న్యాయ సలహా ఎలా పొందాలో తెలియజేశారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి ప్రశాంత జీవితాన్ని గడపాలన్నారు. ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో పి.వి రమణారెడ్డి, పఠాన్ గౌస్ మొహిద్దీన్‌ఖాన్, శ్రీనునాయక్, శివశంకర్, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లారీ-ద్విచక్రవాహనం ఢీ ఆరు నెలల గర్భవతి మృతి

**వినుకొండ,ఆగస్టు12,ప్రభాతవార్త:**

లారీ-ద్విచక్రవాహనం ఢీ కొన్న ఘటనలో ఆరు నెలల గర్భవతి మృతి చెందిన విషాద సంఘటన మండలంలోని కోటప్పనగర్ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. మృతురాలు పెదకంచర్ల గ్రామానికి చెందిన గుడిపాటి అనుషా(25). అదే విధంగా ఈ ఘటనలో 2ఏళ్ళ చిన్నారికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు



తరలించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సంఘటన తెలుసుకుని హుటాహుటిన వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

# ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలి

**నూజెండ్ల,ఆగస్టు11,ప్రభాతవార్త:** హర్ ఘర్ తిరంగా వేడుకల్లో భాగంగా మండలంలో అమృత్ సరోవర్ నిర్మన్ ద్వారా అభివృద్ధి చేసిన ఉప్పలపాడు చెరువును ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సందర్శించారు. విద్యార్థులతో కలసి 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చెరువు కట్ట చుట్టూ మొక్కలు నాటారు.



విద్యార్థులకు దేశభక్తుల జీవిత విశేషాలను తెలియజేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# జనగణమన ఖ్యాతి ఖండాంతరాలకు ..



జాతీయ గీతం.. పాడినా, విన్నా దేశభక్తి ఉప్పొంగుతుంది. అలాంటి దీన్ని ఏకధాటిగా ఏడు గంటలపాటు ఆలపించింది అర్చన. జనగణమనకు ప్రపంచ ఖ్యాతి దక్కేలా చేయడమే తన ఉద్దేశమంటోంది. ఇంతకీ ఆమెవరో చదివేయండి.

అర్చన పండుగది కరీంనగర్. ప్రైవేటు పాఠశాలలో వైస్ ప్రిన్సిపాల్. చిన్నప్పట్నుంచీ జాతీయగీతాన్ని ఆలపించడమంటే చాలా ఇష్టం. లయబద్ధంగా పాడుతోంటే టీచర్లు పొగిడే వారు. అలా దానిపై ఆసక్తి పెరిగింది. ఈ క్రమంలోనే దాని గురించి తెలుసుకుంటే. మొత్తం అయిదు చరణాలున్నాయని తెలిసింది. మనం పాడేదేమో ఒక్క చరణమే! చాలామందికి ఈ విషయం తెలియకపోవడమూ గమనించింది. ఈ విషయాన్ని అందరికీ తెలియజేయాలనుకుంది. ఇప్పటికీ ఎక్కడ జాతీయ గీతం ఆలపించే అవకాశమొచ్చినా వదులు కోదు. తన దేశభక్తిని చాటే సాధనంగా భావిస్తుంది. విదేశీ సందర్శన, అక్కడి సంప్రదాయాలను తెలుసుకోవడమంటే ఆసక్తి. కొన్ని దేశాలు వారి జాతీయ గీతానికిచ్చే గౌరవం ఆశ్చర్యపరిచింది. ఆలాపన సమయంలో వాళ్ల కఠిన నియమాలు పాటిస్తారు. మన దగ్గర కొందరిలో అది కొరవడటం బాధనిపేంచేది. అందుకే తన విద్యార్థుల్లో వీటిపై అవగాహన కల్పిస్తుంది. తనకు ఎప్పట్నుంచో జాతీయగీతాన్ని విశ్వవ్యాప్తం చేయాలనే కోరిక. ఈ దేశాల్ని చూశాక మరింత ఎక్కువైంది. అందుకు గిన్నిస్ బుక్ రికార్డు మార్గమని నిబంధనలు తెలుసుకుంది. ఐదు చరణాలనూ కలిపి 5.20 నిమిషాల్లో పూర్తి చేయాలి. 75 సార్లు పాడటానికి ఏడు గంటలు. లాక్‌డౌన్‌లో కావాల్సినంత సమయమూ దొరికింది. శ్వాసపై దృష్టిపెడుతూ సాధన చేసింది. ఆ సమయంలో కరోనా బారిన పడ్డా, ఊపిరితిత్తులు ఇన్‌ఫెక్షన్‌కు గురైనా.. కొనసాగించింది. లండన్‌లోని సంస్థకు 40 వినతులు పంపాక అంగీకరించారు. అయితే తన సొంత జిల్లాలోనే కార్యక్రమం నిర్వహించాలని కోరింది. కరీంనగర్‌లో అజాద్‌కీ అమృత్ మహోత్సవాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 6.30 గం. వరకు ఏకబిగిన 7గం.లపాటు జాతీయ గీతాన్ని ఆలపించింది. నా కల నేటికి నెరవేరింది. పిల్లల్లో విద్యార్థి దశ నుంచే దేశ భక్తి భావాలను పెంపొందించాలి. యువతలో మన దేశ చరిత్రపై అవగాహన కల్పించాలి. ఇది వేలమంది వీరుల పోరాట ఫలం. ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు పాఠ్యాంశాలకే పరిమితమవొద్దన్నది నా ఆశ. భవిష్యత్‌లోనూ ఆ దిశగా కార్యక్రమాలు చేస్తా'. ❑

# రుచిగా ఇడ్లీ బజ్జీ

ఉదయం అల్పాహారంలో చాలామంది ఇడ్లీ తింటారు. సాయం కాలంపూట స్నాక్స్‌లా బజ్జీల్లాంటివి ఇష్టపడుతుంటారు. అయితే ఈ రెండింటినీ కలిపి తింటే ఎలా



ఉంటుంది? ఇడ్లీ బజ్జీలా చాలా రుచిగా ఉంటుంది. ఇడ్లీతో కూడా బజ్జీలు వేసుకోవచ్చు. ఒక్కోసారి ఇడ్లీలు మిగిలితుంటాయి. అలాంటి సమయంలో ఇలా ట్రై చేసి చూడండి.

**కావాల్సినవి :** ఇడ్లీలు -నాలుగు (నిలువుగా ముక్కలుగా కోసి పెట్టుకోవాలి), శనగపిండి అయిదు చెంచాలు, బియ్యపిండి-రెండు చెంచాలు, ఉప్పు- తగినంత, కారం, జీలకర్ర పొడి, వాము - అర చెంచా చొప్పున వంటసోడా-చిటికెడు, నూనె-వేయించడానికి సరిపడా

**తయారీ :** గిన్నెలో శనగపిండి, బియ్యపిండి, ఉప్పు, కారం, వాము, జీలకర్ర పొడి, వంటసోడా వేసి, తగినన్ని నీళ్లు పోసి బజ్జీ పిండిలా కలిపి పక్కన పెట్టుకోవాలి. స్టవ్ వెలిగించి కడాయి పెట్టి నూనె పోయాలి. ఇది వేడయ్యాక ఇడ్లీ ముక్కలను బజ్జీ పిండిలో ముంచి కాగుతున్న నూనెలో వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. టేస్టీ ఇడ్లీ బజ్జీలు రెడీ. వీటిని టొమాటో సాస్‌తో తింటే చాలా బాగుంటాయి. ❑

# పిల్లల భావాలు తెలుసుకోవాలి..

మనం ఎంతసేపూ చెప్పిన మాట వినడం లేదు, సరిగ్గా చదవడంలేదు.. అంటూ పిల్లలు మీద అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆందోళన పడుతుంటామే తప్ప వాళ్ల భావాలెలా ఉన్నాయన్నది ఆలోచించడం లేదు. ఈ ధోరణి మారాలని, చిన్నారుల కోణంలో చూసి వాళ్ల ఇబ్బందులేమిటి, మనం ఎంత వరకూ న్యాయం చేస్తున్నామో ఆలోచించాలంటున్నారు మానసిక నిపుణులు. తల్లిదండ్రుల మీద కొందరు పిల్లల ఫిర్యాదులిలా ఉన్నాయి. ఇవి మీకూ వర్తిస్తాయేమో ఆత్మపరిశీలన చేసుకోండి అని సూచిస్తున్నారు..



- మా అమ్మానాన్న నన్ను అర్థం చేసుకోరు' ఇది చాలా మంది చిన్నారుల మనసులో మాట. భయంతోనో భక్తితోనో కొందరు పెద్దల ముందు బయటపడకపోయినా మిత్రులతో చెప్పుకుని బాధపడుతున్నారు. ఈ లెక్కన మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో అర్థమవుతోంది కదా! పిల్లల ఆలోచన సరిగా లేనందువల్లే పెద్దలు కోప్పడతారన్న మాట నిజమే అయినా బెదిరించీ భయపెట్టీ మార్పు తేవాలనుకోవద్దు. వాళ్ల స్థాయిలోకి వెళ్లి నెమ్మదిగా నచ్చజెప్పండి.
- ఇక వారి రెండో ఫిర్యాదు.. 'మా అమ్మానాన్నలు నా మీద పెత్తనం చేస్తారు. అన్నిటికీ నియంత్రిస్తారు.' వాళ్లెక్కడ తప్పుదారిలో వెళ్తారోననే భయంతోనే పెద్దలు అదుపు చేస్తారనేది మనందరికీ తెలిసిందే. కానీ పిల్లలు అంత అసంతృప్తితో, ఆందోళనతో ఉన్నారని అధ్యయనాలు చెబుతుంటే మనం మారక తప్పదు కదా! నువ్వు ఎంచుకున్న దారిలో ఇన్ని ఆటంకాలుంటాయి, అనర్థాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పుడే మరోవైపు మళ్లకపోతే చేతులు కాలాక పట్టుకున్న చందమౌతుంది. ఆనక నీ ఇష్టం' అని విడమరిచి చెబితే అది నియంత్రణలా కాకుండా సూచనలా ఉంటుంది.
- మూడో ఫిర్యాదు.. 'నా శక్తికి మించి ఆశిస్తారు'. ఇది కచ్చితంగా ఒప్పుకుని తీరాల్సిందే. మనలో చాలామంది పిల్లల స్థాయేంటో, అభిరుచి ఏమిటో తెలుసుకోకుండా తోటి వారితో పోలుస్తూ మొదటి ర్యాంకు తెచ్చుకోవాలనో మరోటో టార్గెట్లు పెట్టడం తెలిసిందే. అది వాళ్ల మెదడుకు ఎంత భారమౌతుందో ఆలోచిస్తే అలాంటి పరిస్థితి కల్పించం.
- నాలుగోది కూడా అలాంటిదే.. 'నువ్వలానే ఉండాలంటూ ఒత్తిడి చేస్తారు'. ఇలా చేస్తే బాగుంటుంది. చేయగలవా అని అడిగితే చిన్నారులు ఒత్తిడికి గురవ్వరు. చేయగలిగితే చేస్తారు. లేదంటే తమకు నచ్చిన మరోదాంట్లో నైపుణ్యం చూపిస్తారు.
- ఐదోది.. 'క్రమశిక్షణ పేరుతో బాధ పెడుతున్నారు'. క్రమశిక్షణ లేకపోతే ఎలా అంటారా? అవధి దాటకుండా చూసుకోండి. చెప్పేది కటువుగా లేకుండా అదెంత అవసరమో అర్థమయ్యేలా చూడండి. ❑

# ఈ కాలంలో ఇమ్యూనిటీ పెరగాలంటే..

కాలం మారు తున్న కొద్దీ వివిధ రకాల ఇన్ఫెక్షన్లు మన శరీరంపై దాడి చేస్తుంటాయి. వాటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే రోగనిరోధక వ్యవస్థను దృఢంగా ఉంచుకోవాలి. ఈ క్రమంలోనే ఆయా కాలాల్లో లభించే పండ్లు, కాయగూరలు తీసుకోవడంతో పాటు ఆహార నియమాల్లోనూ పలు మార్పులు చేర్పులు చేసుకోవడం అవసరం అంటున్నారు పోషకాహార నిపుణులు. ఈ క్రమంలో ఈ చిటపట చినుకుల కాలంలో ఏయే పదార్థాలు తీసుకోవాలి. ఫలితంగా ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటి? తదితర విషయాలు గురించి తెలుసుకుందాం.





**రోగనిరోధక శక్తికి ఈ కాయగూరలు ...** వర్షాకాలంలో ఆకుకూరలు పండించడానికి నేల అనువుగా ఉండదు. అందుకే వాటికి బదులుగా తీగ జాతికి జాతికి చెందిన సొరకాయ, గుమ్మడి, కాకర, బీరకాయలతో పాటు క్యారట్, చిలగడ దుంప, చేమదుంప.. వంటి దుంప జాతికి చెందిన కాయగూరల్ని ఆహారంగా తీసుకోవాలి. ఇవన్నీ జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేయడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి.

**గింజలు - చిరుధాన్యాలు ...** వర్షాకాలంలో రాగులు ఎక్కువగా పండుతాయి. కాబట్టి రాగి జావ, రాగి రొట్టె, రాగులతో తయారుచేసుకునే అప్పడాలు కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. అలాగే సామలు, కొర్రలు, వంటి చిరుధాన్యాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. ఈ క్రమంలో వీటితో ఆయా ప్రాంతా ల్లో సంప్ర దాయ వంటకాల్ని తయారుచేసుకొని పెరుగు, బటర్‌తో ఆరగించవచ్చు. ఇక అన్నం, జొన్నలు, గోధుమ లను ఏ సీజన్‌లోనైనా తీసుకోవచ్చు. మొక్కజొన్న కూడా లోకల్‌గా దొరికేవే తీసుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరం.



**పప్పుల్లో పోషకాలెన్నో ! ...** కొంతమంది వర్షాకాలంలో మాంసం, చేపలు తినడానికి ఇష్టపడరు. ఈ క్రమంలో - ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉన్న పప్పు ధాన్యాలు వర్షాకాలంలో ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలన్నీ అందిస్తా. ఇక వీటిలోనూ మొలకెత్తినవి తీసుకుంటే మరీ మంచిది. పప్పులతో తయారుచేసుకునే వంటకాలు, పప్పులన్నీ కలిపి తయారుచేసే సబ్జీ, అప్పడాలు, ఇలా ఎవరి ప్రాంతానికి తగినట్లుగా వారు సరికొత్త వంటకాలు తయారుచేసుకొని తీసుకోవచ్చు. ఇక ఈ సీజన్‌లో ఉలవలు, అలసందలు మరీ మంచివి. ఈ రెండు పప్పు ధాన్యాలు చర్మ ఆరోగ్యానికి, కేశ సంరక్షణకు చాలా ఉత్తమం.

**వాడిన నూనె తిరిగి వాడద్దు !** ఆహారం విషయంలోనూ ఒక్కో కాలానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఈ క్రమంలో వేసవిలో మామిడి పండ్ల హవా కొనసాగితే.. వర్షాకాలంలో వేడివేడిఆ బజ్జీలు తినాలనిపిస్తుంటుంది. అయితే ఈ క్రమంలో పల్లీ, ఆవ, కొబ్బరి.. నూనెలు వాడచ్చు. అలాగే ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ ఇతర పదార్థాల తయారీకి వాడకూడదు. మనం తీసుకునే ఆహారంలో విటమిన్ 'డి', అత్యవసర కొవ్వులుండేలా చూసుకోవాలి. ఎందుకంటే అత్యవసర కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయుల్ని క్రమబద్ధీక రించడానికి తోడ్పడతాయి. ❑



# పట్టుచీరెను ప్రత్యేకంగా..

శుభ కార్యలకు వెళ్లాలన్నా, ప్రత్యేక సందర్భం, పండుగలకైనా ధరించేది పట్టుచీరే. వీటి ఖరీదు వేల నుంచి లక్షల్లోనే ఉంటుంది. నచ్చిన పట్టుచీర కొనుక్కోగానే సరిపోదు. వాటిని జాగ్రత్తగా పరిరక్షిస్తే దశాబ్దాల తరబడి ఉపయోగించు కోవచ్చు అంటున్నారు నిపుణులు. ఇందుకు కొన్ని చిట్కాలు తెలుసుకుందాం..

టీ, కాఫీ, ఐస్‌క్రీం లేదా నూనె మరకలు పడినప్పుడు వెంటనే పట్టుచీరలో ఆ ప్రాంతాన్ని నీటితో శుభ్రపరచడం, వేడినీటిలో లేదా వాషింగ్ మెషిన్‌లో వేయడం లాంటి చేయొద్దు. మరక ఆరాక గోరువెచ్చని నీటిలో మైల్డ్ షాంపూ లేదా బాడీ సోప్ కలిపి అందులో మరక పడిన ప్రాంతం మాత్రం తడిసేలా అయిదు నిమిషాలు నాననివ్వాలి. ఆ తర్వాత బ్రష్‌తో కాకుండా చేతితోనే శుభ్రపరచి నీటిలో ముంచి తీయాలి. చీరను పిండకూడదు. పిండితే ముడతలు ఏర్పడి ఇస్త్రీ చేసినా అవి పోవు. ఉతికిన వెంటనే మొదట మెత్తని వస్త్రంతో కలిపి పట్టుచీరను మృదువుగా రోల్ చేయాలి. నాలుగైదు నిమిషాలకు చీరలోని తడి ఆరిన తర్వాత నీడలో లేదా ఫ్యాన్ గాలిలో ఆరని వ్వాలి. దీంతో మరకలు దూరమవడమే కాకుండా పట్టుచీర ఎప్పటిలా కొత్తదానిలా కనిపిస్తుంది.

దీనిపై మృదువైన కాటన్ వస్త్రం వేసి తక్కువ వేడితో ఇస్త్రీ చేస్తే చాలు.

**మడిచేటప్పుడు...** వార్డ్‌రోబ్‌లో మిగతా చీరలతో కలిపి పట్టుచీరలను ఉంచకూడదు. ప్రత్యేక మస్లిన్ క్లాత్ సంచిలో విడిగా భద్రపరచాలి. వీటికోసం వార్డ్‌రోబ్‌లో ప్రత్యేకంగా అర కేటాయించడం మంచిది. వార్డ్‌బోబ్‌లో స్థలం లేకపోతే మార్కెట్‌లో ప్రత్యేక కవర్లు, డబ్బాలు దొరుకుతున్నాయి. ఒక్కో చీరను ఒక్కో మస్లిన్ క్లాత్ కవర్‌లో ఉంచి, వాటిని ఇందులో భద్రపరిస్తే చాలు. లేకపోతే తెలుపు రంగు కాటన్ తలగడ కవర్లున్నా వాటిలో భద్రపరచుకోవచ్చు.



**హ్యాంగర్‌కు...** పట్టుచీరలను హ్యాంగర్‌కు వేసినప్పుడు నెలలతరబడి అలాగే ఉంచేయ కూడదు. ప్రతి మూడు నెలలకొక సారి తీసి వ్యతిరేకదిశగా మడిచి తిరిగి హ్యాంగర్‌కు వేయాలి. ఇలా చేస్తే చీరలపై శాశ్వతంగా మడతలు ఏర్పడవు. అంతేకాదు, పట్టుచీరను మడిచేటప్పుడు పైట అంచు లోపలకి వచ్చేలా చేయాలి. జరీ అంచుపైకి వచ్చినట్లుగా ఉంటే కొంత కాలానికి జరీ నల్లబడే అవకాశం ఉంద. అలాగే బయటికి వెళ్లి వచ్చిన తర్వాత చీరను నాలుగుమడతలుగా వేసి ఫ్యాన్ గాలిలో ఆరనివ్వాలి. మెత్తని వస్త్రంతో చీరంతా మృదువుగా రుద్ది, రెండుమూడు గంటల తర్వాత వార్డ్‌రోబ్‌లో ఉంచితే చాలు. ❑



# సౌందర్య సాధనం గుమ్మడి

వీరీ వీరీ గుమ్మడి పండు వీరీ పేరేమీ అన్న ఆట ఆడని వారు.. గుమ్మడి కాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నారట అనే సామెత వాడని వారూ తెలుగునాట ఉండరు. మరి మనం ఇంతగా తలుచుకునే గుమ్మడి ఆరోగ్యానికి మహా మంచిది తెలుసా? సంపెంగ రంగులో అందంగా ఉండే గుమ్మడి కాయలో ఏమేం లాభాలున్నాయంటే..

- ఇందులో విటమిన్లు, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, జింక్, మెగ్నీషియం, సోడియం, పీచు పుష్కలంగా ఉన్నందున మంచి పోషకాహారం.
- గుమ్మడి శరీరానికి శక్తినివ్వడమే గాక రక్తంలో చేరిన మలినాలను బయటకు పంపుతుంది. ఇందులో ఉన్న యాటీ ఆక్సిడెంట్లు కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది రక్తప్రసరణ సాఫీగా ఉండేలా చేస్తుంది. బిపిని నివారిస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ని హరిస్తుంది. హృద్రోగాలను అరికడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.
- గుమ్మడి తినడం వల్ల జీర్ణప్రక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం నుంచి బయట పడొచ్చు. ఇందులోని ఎ-విటమిన్ కళ్లకంఎతో మంచిది.
- శరీర బరువు తగ్గించుకోవడానికి నానా యాతనా పడినా ఫలితం మాత్రం లేదంటూ కొందరు మహిళలు బాధపడుతుంటారు. అలాంటివారు ఆహారంలో గుమ్మడి ఉండేలా చూసుకోండి. అది బరువు తగ్గకుండా, పెరగకుండా సమంగా ఉండేలా చేస్తుంది.
- మధుమేహంతో యాతన పడుతున్న వారికి గుమ్మడి ఔషధంలా పని చేస్తుంది.
- వ్యాయామం చేసిన తర్వాత కొన్ని గుమ్మడి గింజలు తినడం వల్ల అలసట తీరుతుంది. ప్రమాదవశాత్తూ గాయపడిన లేదా అనారోగ్య కారణంతో బలహీనంగా అయినవారు గుమ్మడి గింజలు తినడం వల్ల త్వరగా కోలుకోవచ్చు. ఈ గింజలు రోజూ కొన్ని తినడం ఆరోగ్య లక్షణం. శరీరంలో అన్ని భాగాలకూ విటమిన్లూ, ప్రొటీన్లూ అందుతాయి. ❑

# పొట్ట ఉబ్బరం సమస్య ..

కొన్నిసార్లు పొట్ట ఉబ్బరం సమస్య చాలా ఇబ్బంది పెడుతుంది. చాలా సమయం నుంచి ఏమీ తినకపోయినా పొట్ట ఉబ్బరంగా ఉంటుంది. కొంతమందిలో ఈ సమస్య తరచుగా కనిపిస్తుంది. ఈ సమస్య నుంచి బయటపడాలంటే ఇలా చేయాలి.

- బొప్పాయి, పైనాపిల్, కివీ వంటి పండ్లు జీర్ణశక్తిని పెంచుతాయి. గ్యాస్ ఉత్పత్తి కావడాన్ని తగ్గిసాయి. ప్రొటీన్లు, స్టార్చ్, కొవ్వు జీర్ణం కావడానికి ఉపయోగతాయి. పైనాపిల్‌లో డైజెస్టివ్ ఎంజైమ్స్ ఉంటాయి. ఒక ప్రొటీన్ జీర్ణయమయ్యేలా చేయడంలో బొప్పాయి చక్కగ ఉపయోగపడుతుంది. అలాగే కివీ పండు పేగుల్లో కదలికలను పెంచుతుంది.
- అరటికాయలో పొటాషియం పాళ్లు ఎక్కువ, పొట్టలో పేరుకుపోయిన సోడియంను బయటకు పంపి ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరగడానికి సహాయపడు తుంది. చిలగడదుంపల్లోనూ పొటాషియం ఎక్కువగా లభిస్తుంది.
- పెరుగు, బ్లాక్ క్యారెట్ జ్యూస్, సౌర్క్రాట్ (తురి మిన క్యాబేజీని లాక్టిక్ ఆమ్లంలో పులియబెడతారు) వంటి వాటిలో ప్రొబయోటిక్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి తీసుకుంటే పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. పొట్ట ఉబ్బరం సమస్య దరిచేరకుండా ఉంటుంది.
- యాపిల్ సిడార్ వెనిగర్ పొట్టలోని ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. పొట్టలో యాసిడ్‌ను బలోపేతం చేస్తుంది.
- వాము, జీలకర్ర పొట్టను శుభ్రం చేస్తాయి. ఇవి జీవక్రియల రేటును మెరుగుపరుస్తాయి. పొట్ట సంబంధ సమస్యల నుంచి ఉపశమనాన్ని అందించడానికి సహాయపడతాయి.



పుదీనా టీ కూడా పొట్ట ఉబ్బరం నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఇది మలబద్ధకం సమస్య దరిచేరకుండా చూస్తుంది. బెర్రీ పండ్లలో ఫైబర్ శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఫైబర్ జీర్ణం కావడానికి ఎంజైముల అవసరం ఉండదు. కాబట్టిఎంత శాతం తీసుకుంటామన్నదే ముఖ్యం. ఫైబర్ శాతం మరీ ఎక్కువైన ఉబ్బరం సమస్యకు దారి తీస్తుంది. ఉబ్బరం సమస్యకు పసుపు, అల్లం, నిమ్మరసం చక్కగా పనిచేస్తాయి. వీటిని తీసుకోవడం ద్వారా పొట్ట ఉబ్బరం సమస్య దరిచేకుండా చూసుకోవచ్చు. అలాగే రోజు మూడు నుంచి నాలుగు లీటర్ల నీళ్లు తాగాలి. ఆహారం బాగా నమిలి తినాలి. పంచదార శాతం ఎక్కువగా ఉండే పదార్థాలు, పాల ఉత్పత్తులు, క్యాలీఫ్లవర్, ముల్లంగా, క్యాబేజీ వంటి వాటిని తక్కువగా తీసుకోవాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే పొట్ట ఉబ్బరం సమస్య దరిచేరకుండా ఉంటుంది. ❑

## చెలి చిట్కా

మెంతిపొడిలో కాసిని నీళ్ల కలిపి మొటిమలు బాధించే చోట రాస్తే త్వరగా తగ్గుముఖం పడతాయి. ❑



# వ్యాస ఘట్టాలు ..



మనం స్నాన ఘట్టాలను గూర్చి విన్నాం. పుష్కరాల సందర్భంలో పుణ్యతీర్థాల్లోని నదుల్లో పుణ్యస్నానాలు చేయటానికి భక్తులకు కొన్ని వసతులను సమకూరుస్తూ నది వెంట అక్కడక్కడ కొన్ని స్థలాలను ఏర్పరుస్తారు. వాటిని స్నాన ఘట్టాలని అంటారు. మరి వ్యాస ఘట్టాలేమిటి? వాటిని గూర్చి పరమగురువు చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారు ఇలా చెబుతారు 'వ్యాసుడు భారతం చెబుతూ ఉండగా మేరు శిఖరంపై కూర్చొని తన దంతంతో వినాయకుడు రాస్తూ ఉండేవాడు. వేగంగా శ్లోకాలు చెబుతా, అంతవేగంతో నీవు రాయవలసి ఉంటుందని వినాయకునితో అన్నాడు వ్యాసుడు నేను రాయడం. మొదలుపెడితే నా వేగాన్ని తట్టుకోగలవా అని వినాయకుడు సహలు విసిరాడు. నీవు చెప్పటం మానేస్తే నేనిక రాయనన్నాడు. వినాయకుడు మానివేస్తే ఇక రాసేవారుండరని, ఏదో యాంత్రికంగా శ్లోకాలు రాయటం కాదు ప్రతి శ్లోకాన్ని అర్థం చేసికొని రాయాలని షరతు విధించాడు వ్యాసుడు. వినాయకుడు అంగీకరించాడు. విశ్రాంతి కావాలనుకున్నప్పుడు ప్రతి వేయి శ్లోకాలకు ఒక క్లిష్టమైన శ్లోకాన్ని చెప్పేవాడు వ్యాసభగవానుడు. దానిని ఆలోచించి మరీ రాయాలి కదా! ఈ లోపుగా కొంత విశ్రాంతి వ్యాసునకు లభించేది. వీటినే వ్యాస ఘట్టాలంటారు. అందొకటి చెబుతా, అని స్వామి వారు నదీ జలం కేశవ నారికేతుః' అను శ్లోకాన్ని చెప్పిదాన్ని. అర్థం చేసుకోవటానికి వినాయకునికే ఎంతో సమయం పట్టిందంటారు. అప్పుడు, వ్యాసుడు తీరిగ్గా విశ్రాంతి తీసుకొని ఉంటాడు. మనకు పుణ్యం రావాలంటే స్నాన ఘట్టాల్లో ఎలా మునకలు వేయాలో, జ్ఞానం కావాలంటే వ్యాస ఘట్టాల్లోని లోతులకు వెళ్ళాల్సిందే. సంస్కృత భాషలోని గొప్పతనం తెలియాలన్నా, మన బుద్ధి బాగా వికసించాలన్నా గాయత్రీ మంత్రాన్ని భక్తితో జపించి నట్లే వ్యాస ఘట్టాలను శ్రద్ధతో, శ్రమతో శోధించాల్సిందే. సత్ఫలితాన్ని పొంది తీరుతాం. జపతపాల కన్నా ఎక్కువ ఫలితాన్నే ఇస్తుంది. వ్యాస ఘట్టాల అధ్యయనం.

- రాచమడుగు శ్రీనివాసులు.

ఆధ్యాత్మికం

# ఒక్కరోజులో 4.85 లక్షల మందికి కరోనా

## ప్రతి పదిలక్షల జనాభాలో 76వేల మందికి వైరస్ - ప్రపంచంలో 59.35 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు - 64.49 లక్షలకు చేరుకున్న మృతులు

**జనీవా, ఆగస్టు 12:** ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. కొత్తగా గడచిన 24 గంటల్లో 4.85 లక్షలమందికి కరోనాసోకినట్లు తేలింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76,139 మందికి వైరస్ సోకుతుంటే వారిలో 827 మంది చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 59.35 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.49 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 56.55 కోట్లకు పైబడ్డాయి. మరో 2.15 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.83 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 18.88 లక్షలమంది చనిపోయారు. మరో 9491 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.02 కోట్లకుపైగా ఉంటే మరో 62.10 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.22 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.12 లక్షలమంది చనిపోయారు. మరో 9949 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.52 కోట్లకుపైగా ఉంటే మరో 54.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.58 కోట్లకుపైగా కరోనా బాధితులు వెలుగులోకిరాగా వారిలో 14.54 లక్షలమంది చనిపోయారు. మరో 13,144 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 79.69 లక్షలకుపైగా నమోదయ్యాయి. మరో 79.69 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.29 కోట్లమందికి కరోనాసోకి 13.20 లక్షల మంది చనిపోయారు. మరో 10,577 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.05 కోట్లకుపైడితే మరో 10.33 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.18కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.89 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.18 కోట్లమందికి కరోనాసోకి వారిలో 17,956 మంది చనిపోయారు. రికవరీలు 1.14 కోట్లకుపైగా నమోదుకగా మరో 3,75లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# చేతులు జోడించి చెబుతున్నా.. ప్రధాని పదవిపై నాకు ఆసక్తి లేదు



## బీహార్ సీఎం నితీష్

**పాట్నా, ఆగస్టు 12:** ప్రధాన మంత్రి పదవిపై తనకు ఆసక్తి లేదని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. ఈ విషయంలో రోజూ తనకు చాలా ఫోన్ కాల్స్ వస్తున్నాయని చెప్పారు. బిజెపి ఎన్డీఏతో తెగదెంపులు చేసుకున్న నితీష్ బీహార్లో జెడియూ, ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమితో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన మంత్రి పదవిపై తాను దృష్టిపెట్టవచ్చనే వార్తలను ఆయన ఖండించారు. చేతులు జోడించి చెబుతున్నా. నాకు అలాంటి ఆలోచనలు లేవు. అందరి కోసం పనిచేయడమే నా పని. ప్రతిపక్షాలన్నీ కలిసి పనిచేసేలా కృషి చేస్తాను. వాళ్లు కూడా ఇదే పని చేస్తే బాగుంటుంది అని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి నుంచి వైదొలిగి మిత్రపక్షమైన బిజెపికి నమ్మకద్రోహం చేశారంటూ బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలపై నితీష్ స్పందించారు. ఇవి అర్థరహిత, నిరాధార ఆరోపణలు అన్నారు. ఇక బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వి యాదవ్‌కు జెడ్ ప్లస్ భద్రత కల్పించడంపై ప్రశ్నించే హక్కు బిజెపికి లేదన్నారు. తేజస్వి భద్రతకు అభ్యంతరం చెప్పాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తేజస్వి డిప్యూటి సిఎం. అతను జెడ్ ప్లస్ భద్రత ఎందుకు పొందకూడదు? బిజెపి వాళ్లు పిచ్చి మాటలు మాట్లాడతారు. అవన్నీ పనికిరావిని అని నితీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** నర్సాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తన సెక్యూరిటీ, తనయుడిపై



ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని వేసిన రఘురామ పిటిషన్‌ను సుప్రీం కోర్టు శుక్రవారం డిస్మిస్ చేసింది. కాగా ఎపి ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌పై దాడి కేసులో రఘురామ సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఇక విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు లాయర్ అదనపు సమాచారం కోసం సమయం కోరారు. ఈ క్రమంలో ధర్మాసనం కేసు ఎఫ్ఐఆర్ దశలోనే ఉంది కదా, విచారణ కానివ్వాలని అభిప్రాయం వ్యక్తం చేస్తూ అత్యున్నత న్యాయస్థానం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఇదిలా ఉండగా, రఘురామ కృష్ణరాజుకు తెలంగాణ హైకోర్టులో కూడా చుక్కెదురైన విషయం విదితమే. గచ్చిబౌలి పిఎస్‌లో దాఖలైన కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా, హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు పేర్కొంది. అయితే రఘురామకృష్ణరాజు ఇంటి వద్ద విధి నిర్వహణలో ఉన్న ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌ను ఇంట్లో నిర్బంధించి దాడి చేశారన్న విషయంలో గచ్చిబౌలి పిఎస్‌లో కేసు నమోదైంది. ఈ క్రమంలో కేసు కొట్టివేయాలని క్వాష్ పిటిషన్ దాఖలుచేశారు. పిటిషన్‌పై విచారణలో భాగంగా కోర్టులో పోలీసులు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌ను ఇంటోలన నిర్బంధించి దాడి చేశారని కోర్టుకు తెలిపారు. ఈ విషయంలో తమ వద్ద తగిన ఆధారాలు ఉన్నాయని కోర్టుకు చెప్పారు. కేసు దర్యాప్తు కీలక దశలో ఉందని పోలీసులు స్పష్టం చేశారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బంది సస్పెండ్ అయ్యారని తెలిపారు. దీంతో పోలీసుల వాదనతో ఏకీభవించిన హైకోర్టు, రఘురామకృష్ణరాజు వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు పేర్కొంది.

# రిటైల్ ద్రవ్యోల్బణం 6.71%

## ఆర్‌బిఐ అంచనాలను దాటేసిన ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** రిటైల్ ద్రవ్యోల్బణం జులైనెలలో 6.71శాతంగా నమోదయింది. గడచిన మార్చినెలనుంచి చూస్తే ఆరునెలల కనిష్టానికి నమోదయిందని అంచనావేసినా రిజర్వ్‌బ్యాంకు లక్ష్యం కంటే పెరిగింది. ఏడునెలలుగా ఆర్‌బిఐ అంచనాలు దాటి రిటైల్‌ద్రవ్యోల్బణం నమోదవుతోంది. జూన్‌నెలలో ఏడుశాతం నమోదయింది. వరుసగా మూడోనెలలో కూడా ఏడుశాతమే నమోదయింది. ఏడాది క్రితం ఇదేనెలలో 7.01శాతంగా ఉంది. గతనెలలో ఆహారధరలు కొంతమేర తగ్గాయి. అయితేఇందన ధరలు కూడా కొంతమేర ఒత్తిడిని తగ్గించాయనే చెప్పాలి. జులైనెలలో ఆహారద్రవ్యోల్బణం 6.75శాతంగా ఉంది. అదే జూన్‌నెలలో 7.75శాతంగా నమోదయింది. జులైనెలలో రిటైల్‌ద్రవ్యోల్బణం అంచనాలకు అనుగుణంగానే నమోదయిందని కోటక్ మహీంద్ర చీఫ్ ఎకానమిస్ట్ ఉపాసనా భరద్వాజ్ అన్నారు.



అయితే ఆర్‌బిఐ ఆరుశాతం కంటే మించి నమోదయింది. 2023 జనవరి వరకూ కూడా ఇదే తీరు కొనసాగవచ్చని ఆమె చెప్పారు. రెపోరేట్లు కూడా ఈ ఏడాది చివరినాటికి ఆరుశాతంగా ఉండవచ్చని, ఆర్‌బిఐ తటస్థ వైఖరిని అనుసరించే అవకాశాలు లేకపోలేదని కోటక్ ఆర్థికవేత్త తెలిపారు. జనవరినెలలో ఆరుశాతం ఉంటే ఫిబ్రవరిలో 6.1, మార్చిఎలో ఏడుశాతం, ఏప్రిల్‌లో 7.8శాతం, మేనెలలో ఏడు, జూన్‌లో ఏడు, జులైలో 6.7శాతంగా నమోదయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు తొమ్మిదిశాతంగా ఉంది. ఉక్రెయిన్ సంక్షోభానికి ముందే బ్యారెల్‌కు 100 డాలర్లకంటే తక్కువకు వచ్చింది. ప్రభుత్వం కూడా జోక్యంచేసుకుని ఇంధనంపై సుంకాలు తగ్గించడం, గోధుమలపై ఆంక్షలు వంటివి కొంతమేర ఊతం ఇచ్చాయనే అంచనా. అయితే ఇప్పటికీ వినియోగరంగ ధరలు రానున్న కాలంలో కొంతమేర పెరుగుతాయన్న అంచనాలున్నాయి. ఆర్‌బిఐ అంచనాలు ద్రవ్యోల్బణంపరంగా ఎగువస్థాయిలో నాలుగుశాతంగా అంచనావేసి రెండుశాతం ఆటూ ఇటూగా ఉంటుందని వెల్లడించింది. అంటే ఆరుశాతంవరకూ ఉండవచ్చని అంచనావేసింది. అందుకు అనుగుణంగాచూస్తే ఇపుడు ఆర్‌బిఐ అంచనాలకంటే కూడా ద్రవ్యోల్బనం పెరిగింది. ద్రవ్యోల్బణగణాంకాలు వెలువడటంతో తన కీలక రెపోరేట్‌ను మొట్టమొదటిసారిగాపెంచింది. 40 బేసిస్‌పాయింట్లు పెంచింది. మేనెలలో జరిగిన సమావేశంలో తీసుకున్న చందంగానే జూఇన్‌లో 50బేసిస్‌పాయింట్లు, ఆగస్టులో 50 బేసిస్‌పాయింట్లు పెంచింది. ప్రస్తుతం రెపోరేటు 5.40శాతంగా ఉంది. అంతకుముందు ఈనెలలో ఆర్‌బిఐ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థికసంవత్సరానికి ఎలాంటిమార్పు ఉండదని 6.7శాతంగా ఉంటుందని వెల్లడించింది. 2022:23 ఆర్థికసంవత్సరంలో మొదటి మూడుత్రైమాసికాల్లో ఇదే తీరునడుస్తుందని అంచనావేసింది. భారత్‌లోని గ్రామీణ ప్రాంతంలో ద్రవ్యోల్బణం జూన్‌నెలలో 7.09శాతం ఉంటే జులై నెలలో 6.80శాతంగా ఉందని తేలింది. పట్టణప్రాంతాల్లో రిటైల్‌ద్రవ్యోల్బణరేటు 6.49శాతంగా ఉంటుందని తేలింది. అలాగే పారిశ్రామిక ఉత్పత్తి జూన్‌నెలలో 12.3శాతంగా ఉంది. మేనెలలో 19.6ఝశాతంపెరిగితే జూన్‌నెలకు కొంతమేర తగ్గింది. 2020 మార్చినెల నాటికి కరోనా వైరస్ దేశం మొత్తం కుదిపేయడంతో 18.7శాతంనుంచి 57.3శాతానికి ఉత్పత్తి మందగించింది. లాక్‌డౌన్లు, కరోనా ఆంక్షల కారణంగానే తగ్గినట్లు కేంద్రం చెపుతోంది.

# క్షమాపణలు కోరిన బ్రిటిష్ హై కమిషనర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** యుకే వీసా అనుమతుల్లో జాప్యం విషయమై భారత్‌లోని బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్ స్పందించారు. వీసాలు అనుమతుల్లో జాప్యం గురించి వివరిస్తూ ట్విట్టర్ వేదికగా ఒక విడియో సందేశాన్ని పంపించారు. ఈ మేరకు అలెక్స్ విడియోలో యుకే వీసాల విషయమై ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరిని ఉద్దేశించి ఎల్లిస్ ఇలా అన్నారు.“ మీలో చాలా మంది 15 రోజుల పని నిమిత్తం యుకేకి వెళ్లడానికి వీసాలను దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇలాంటి వాటికి సంబంధించి పలు వీసా అప్లికేషన్స్ వచ్చాయి. ఆయా వీసాల ప్రాసెసింగ్‌కి



సమయం పడుతోంది. ఈ ఆలస్యం కారణంగా నష్టపోతున్న ప్రతి ఒక్కరికి క్షమాపణలు చెబుతున్నాయి. కొవిడ్ తర్వాత యుకే వీసాలకు డిమాండ్ పెరిగింది. అంతేకాకుండా రష్యా ఉక్రెయిన్‌ల యుద్ధం వల్ల కూడా ఈ డిమాండ్ మరింత ఎక్కువైందని చెప్పారు. అలాగే ఈ వీసా ప్రక్రియ వేగవంతం చేసుకునేలా ప్రజలకు శిక్షణ ఇస్తాం. మొదటగా చాలా మంది ప్రాధాన్యత ఇచ్చే వీసా సేవనే మీకు అందుబాటులో ఉంచుతాం. అలాగే మీ వద్ద కావాల్సిన సరైన పత్రాలు ఉన్నాయని నిర్ధారించడంలో మాకు సహరించండి. అలాగే మీ వీసా సురక్షితంగా ఉండే వరకు మీ విమానటిక్కెట్‌కు కట్టుబడి ఉండొద్దు. యుకే వీసాలు పరిమితి గడువులోగా మంజూరయ్యేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. కేవలం సందర్భకుల వీసాలు జారీచేయడానికే ప్రస్తుతం ఆరు వారాల సమయం పడుతుంది. కొన్ని రకాల వీసా అప్లికేషన్లకు మూడు వారాలకు పైగా పట్టొచ్చు. సాధ్యమైనంత త్వరగా ఈ వీసాలు జారీచేసేలా తాము కృషి చేస్తున్నాం అని అన్నారు.



# రాఖీ అంటేనే ఆ గ్రామంలో భయం

**లక్నో, ఆగస్టు 12:** రక్షబంధన్ అంటే ఒక పండుగ కాదు అన్నచెల్లెల్లు, అక్కతమ్ముళ్ల మధ్య ఒక విడదీయలేని బంధం. ప్రతి కష్టంలో తోడు ఉంటానని అన్నతమ్ముళ్లు ఇచ్చే అభయం. కానీ రాఖీ పండుగ అంటేనే ఓ గ్రామం హడలిపోతుంది. యుపిలోని దుమారియాడిహ్ భిఖంపూర్ జగత్ పూర్వా గ్రామంలో ఎవరూ రాఖీ గురించి ఉత్సాహంగా ఉండరు లేదా పండుగ పేరును కూడా ఉచ్చరించరు. రక్షాబంధన్ జరుపుకుంటే, తమకు చెడు జరుగుతుందని వారు నమ్ముతారు. ఈ పండుగ రోజే గతంలో అనేక అవాంఛనీయ సంఘటనలు జరిగాయి. జగత్ పూర్వాలో 20 గృహాలు ఉన్నాయి. అక్కడ దాదాపు 200 మంది పిల్లలు రాఖీ అంటే భయపడుతున్నారు. సమీప గ్రామాలలో కూడా రక్షాబంధన్ అనే పదాన్ని చెబితేనే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అక్కడి సోదరీమణులు ఆ రోజు రాఖీలు కట్టడానికి నిరాకరిస్తారు. తమ పూర్వీకులు నెలకొల్పిన సంప్రదాయాలను ఉల్లంఘించ కూడదన్నారు. “మా ఇళ్లలో సోదరీమణులు తమ సోదరుల మణికట్టుపై దారం కట్టినప్పుడల్లా, ఈ గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరిగాయి” అని ఆ గ్రామానికి చెందిన కొంత మంది చెప్పారు. “1955లో స్వాతంత్ర్యం వచ్చిన ఎనిమిదేళ్ల తర్వాత మా కుటుంబంలో రక్షా బంధన్ రోజు ఉదయం ఒక యువకుడు హత్యకు గురయ్యారని సూర్యనారాయణ మిశ్రా అన్నారు. ఒక దశాబ్దం క్రితం రక్షా బంధన్ రోజున సోదరీమణుల అభ్యర్థనపై రాఖీ కట్టాలని నిర్ణయించుకున్నారు. కానీ ఆ రోజు కూడా ఏదో ఒక అవాంఛనీయ సంఘటన జరిగింది. ఆ తర్వాత రాఖీ కట్టుకునే ధైర్యం ఎవ్వరూ చేయలేదు. ఈ రోజు కూడా ఈ భయం సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీ కట్టకుండా అడ్డుకుంటుందని మరొకరు చెప్పారు.

# బెంగాల్ సిఎంకు షాక్.. మాజీ ఎంపి రాజీనామా

**కోల్‌కతా, ఆగస్టు 12:** బెంగాల్ సిఎం మమత బెనర్జీకి ఎదురు దెబ్బ తగిలింది. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కొద్దిరోజులకే రాజ్యసభ మాజీ ఎంపీ పవన్ వర్మ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. జనతాదళ్ (యునైటెడ్) నుంచి గతయేడాది నవంబర్‌లో తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. తృణమైల్ కాంగ్రెస్‌లో చేరిన 10 నెలలకే తను పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు ట్విట్టర్‌లో ప్రకటించారు. ప్రియమైన మమత బెనర్జీ జీ, దయచేసి తృణమూల్ కాంగ్రెస్‌కు నా రాజీనామాను ఆమోదించండి. మీ అభిమానానికి, మర్యాదలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అంటూ పేర్కొన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణ పాటించడం లేదని ఆరోపిస్తూ, జనతాదళ్ అప్పటి జాతీయ డిప్యూటీ చైర్మన్ ప్రశాంత్ కిషోర్‌తో పాటు వర్మను జనవరి 2020లో బహిష్కరించింది. పవన్ వర్మ దేశాలకు భారత రాయబారిగా, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతినిధిగా పనిచేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 16,561, మృతులు 49

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,23,557

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 16,561 కేసులు నమోదయ్యాయి. 49 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,23,557కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,73,094మంది కోలుకోగా 1,23,535మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,928కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.53 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,66,243కి చేరగా,79,06,291మంది వరకు కోలుకున్నారు. 1,48,162మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,34,188కి చేరింది. అందులో 66,53,895మంది కోలుకున్నారు. 70,602మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,26,085కి చేరింది. అందులో 39,75,855మంది కోలుకున్నారు. 40,176 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,56,430కి చేరింది. అందులో 35,10,109మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు.

# జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల దుశ్చర్య

## వలస కూలీ దారుణ హత్య

**శ్రీనగర్, ఆగస్టు 12:** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరో దారుణానికి పాల్పడ్డారు. బండిపోర జిల్లాఓని సొద్‌నారా సంబాల్ ప్రాంతంలో ఓ వలస కార్మికుడిని కాల్చిచంపారు. బందిపూర్ జిల్లాలోని అజాస్ ప్రాంతంలో గురువారం అర్థరాత్రి ఈ దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఉగ్రవాదులు కార్మికుడిని లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని, దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అక్కడ మరణించాడని జమ్మూకశ్మీర్ పోలీసులు వెల్లడించారు.



మృతుడు బీహార్‌లోని మధేపురాకు చెందిన మహ్మద్ అమ్రెజ్‌గా గుర్తించారు. అర్థరాత్రి సమయంలో ఉగ్రవాదులు మహ్మద్ అమ్రేజ్‌పై కాల్పులు జరిపారని, అతన్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా, అక్కడ మరణించినట్లు కశ్మీర్ జోన్ పోలీసులు ట్వీట్ చేశారు. కాగా గురువారం రాజౌరి జిల్లాలోని సైనిక శిబిరంపై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో నలుగురు జవాన్లు అమరులయ్యారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో సైనికులు ఇద్దరు ముష్కరులను మట్టుబెట్టారు.

ఈ దాడి జరిగిన కొన్ని గంటల్లోనే ఉగ్రవాదులు వలస కార్మికుడిని లక్ష్యంగా చేసుకుంటూ దాడికి పాల్పడ్డారు. దీంతో జమ్మూకశ్మీర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ ప్రాంతంలో ముమ్మర తనిఖీలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన నళిని

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న నళినీ శ్రీహరన్ తనను విడుదల చేయాలని కోరుతూ



సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నళిని జూన్ 17న మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేసింది. మద్రాస్ హైకోర్టు ముందస్తు విడుదల కోసం ఆమె చేసిన అభ్యర్థనను తిరస్కరించింది. అయితే ఇదే కేసులో దోషిగా ఉన్న ఎజి పెరారివాలన్‌ను అత్యున్నత న్యాయస్థానం తీర్పు మేరకు మే నెలలో విడుదల చేయాలన్ని ఆమె గుర్తు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. ఈ కేసులో రవిచంద్రన్ కూడా విడుదల చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషులుగా తేలిన నళినీ శ్రీహరన్, రవిచంద్రన్, రాష్ట్ర గవర్నర్ అనుమతి లేకుండానే తమను విడుదల చేయాలంటూ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, దీనిని జూన్ 17న తిరస్కరించింది. దీంతో ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 31యేళ్లకుపైగా జైలు జీవితాన్ని అనుభవించానని, తనకు క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ నళిని శ్రీహరన్ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై 2015 నుంచి తమిళనాడు గవర్నరు వద్దే పెండింగ్‌లో ఉందని, నళిని పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చిందని ఆమె తరపున న్యాయవాది సర్వోన్నత న్యాయస్థానానికి వెల్లడించారు. ఇదే హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న ఏడుగురిలో ఒకరైన ఎజీ పేరారివాలన్‌ను విడుదల చేసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం, మే 18న సుప్రీంకోర్టు తన అసాధారణ అధికారాలను వినియోగించింది. 30యేళ్లకుపైగా శిక్ష అనుభవిస్తున్న నేపథ్యంలో విడుదల చేయాలని పేర్కొంది. ఎజి పెరారివాలన్ విడుదల తర్వాత, రవిచంద్రన్, ఆయనతో సహా మిగిలిన ఆరుగురు దోషులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా ప్రభుత్వాన్ని కోరారు. గవర్నరు విడుదల ఫైళ్లను మూడేళ్లుగా పరిగణనలోకి తీసుకోకుండా ఉంచారని, ఇది రాజ్యాంగ వ్యతిరేకమంటూ వారు పేర్కొన్నారు.

# కారుణ్య మరణం కోసం స్విట్జర్లాండ్‌కు..

## అడ్డుకోవాలని కోర్టులో పిటిషన్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతోన్న ఓ వ్యక్తి కారుణ్య మరణానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. భారత్‌లో అందుకు అనుమతి లేకపోవడంతో స్విట్జర్లాండ్ వెళ్లి మరణించేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఈ క్రమంలో చికిత్స పేరు చెప్పి యూరప్ వీసా కూడా పొందాడు. అయితే, ఆయన వెళ్లేది చికిత్స కోసం కాదని కారుణ్య మరణానికేనంటూ బాధితుడి మిత్రురాలు పేర్కొంటున్నారు. దీంతో ఆయనను స్విట్జర్లాండ్ వెళ్లకుండా అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. మైయాల్జిక్ ఎన్సెఫలోమైయోలిటీస్ అనేది దీర్ఘకాలిక అలసట వ్యాధి. వ్యాధి బయటపడిన కొన్ని నెలల్లోనే శారీరకంగా, మానసికంగా తీవ్ర సమస్యలు ఎదురవుతాయి. దీంతో వ్యక్తి ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుంది. ఈ వ్యాధికి చికిత్స లేదు. నోయిడాకు చెందిన ఓ 49 యేళ్ల వ్యక్తి 2014 నుండి ఈ వ్యాధి లక్షణాలతో బాధపడుతున్నాడు. కొన్నిరోజుల క్రితం వరకు ఎయిమ్స్‌లో చికిత్స తీసుకున్నాడు. కొవిడ్ కారణంగా దాతల సహాయం నిలిచిపోవడంతో చికిత్సకు ఆటంకం కలిగింది. దీంతో ఇటీవల ఆరోగ్యపరిస్థితి మరింత క్షీణించడంతో ప్రస్తుతం బెడ్‌కే పరిమితమయ్యాడు. ఈ క్రమంలో కారుణ్య మరణానికి సిద్ధమైన బాధితుడు స్విట్జర్లాండ్ వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాడు.

# జాన్సన్ అండ్ జాన్సన్ బేబి టాల్కమ్ పౌడర్‌లో కేన్సర్ కారకాలు

## ప్రపంచవ్యాప్తంగా అమ్మకాలు నిలిపివేయనున్న సంస్థ

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగించే జాన్సన్ అండ్ జాన్సన్ బేబీ టాల్కమ్ పౌడర్ 2023 తర్వాత కనిపించదు. ఈ ఉత్పత్తిని 2023లో నిలిపివేయాలని కంపెనీ నిర్ణయం తీసుకుంది. దీని స్థానంలో కార్న్ స్టార్చ్‌తో చేసిన పౌడర్‌ను ప్రవేశపెట్టనుంది. జాన్సన్ అండ్ జాన్సన్ తాను విక్రయించే బేబీ టాల్కమ్ పౌడర్ కారణంగా వినియోగదారుల నుంచి సుమారు 38 వేల కేసులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇందులోని ఆస్బెస్టాస్ ఓవేరియన్ కేన్సర్‌కు దారి తీస్తున్నట్లు పలువురు మహిళలు కోర్టు మెట్లెక్కారు. కానీ దశాబ్దాల పాటు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన స్వతంత్ర దర్యాప్తులో తమ ఉత్పత్తి సురక్షితమేనని వైద్య నిపుణులు తేల్చినట్లు జాన్సన్ అండ్ జాన్సన్ ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా పోర్ట్‌ఫోలియోను మదించిన తర్వాత, బేబీ పౌడర్ ఉత్పత్తుల తయారీకి కార్న్ స్టార్చ్‌కు మళ్లాలని నిర్ణయించినట్లు జాన్సన్ అండ్ జాన్సన్ ప్రకటించింది. ఇప్పటికే కొన్ని దేశాల్లో కార్న్ స్టార్చ్ పౌడర్‌ను విక్రయిస్తున్నట్లు పేర్కొంది. జాన్సన్ అండ్ జాన్సన్ టాల్కమ్ పౌడర్‌ను 20 20లోనే అమెరికా, కెనడాలో నిలిపివేసింది.



# నోయిడాలోని 40 అంతస్తుల కూల్చివేతకు గడువు పొడిగింపు

**నోయిడా, ఆగస్టు 12:** నోయిడాలో నిబంధనలకు విరుద్ధంగా 100 మీటర్ల ఎత్తులో కట్టిన 40 అంతస్తుల జంట టవర్లను ఈ నెల 28వ తేదీన కూల్చివేయనున్నారు. ఈ టవర్లను ముందుగా ఈ నెల 21న కూల్చివేయాలని కోర్టు ఆదేశించింది. తాజాగా కూల్చివేత డెడ్‌లైన్‌ను వారం రోజులు పొడిగింది. మొత్తం ప్రక్రియను సెప్టెంబర్ 4వ తేదీలోగా పూర్తి చేయాలని నోయిడా అథారిటీని ఆదేశించింది. దివాలా తీసిన సూపర్ టెక్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీ నిర్మించిన ఈ టవర్స్‌ను కూల్చేందుకు మరికొంత గడువు కావాలని నోయిడా అధికారులు కోర్టును కోరారు. వారి విజ్ఞప్తిని కోర్టు అంగీకరించింది. అంతకుముందు రోజే పేలుడు పదార్థాలతో ఈ జంట టవర్లను నేలమట్టం చేయడానికి సుప్రీంకోర్టు నియమించిన సాంకేతిక నిపుణుడు ఆమోదం తెలిపాడు.

ఈ నెల 28వ తేదీనే కూల్చివేత చేపట్టాలని చెప్పినప్పటికీ, ఏదైనా సాంకేతిక లోపాలు, వాతవరణ సంబంధిత సమస్యలు ఏర్పడితే కూల్చివేత పూర్తి చేసేందుకు వారం రోజుల బఫర్ టైమ్ ఇచ్చింది. జంట టవర్ల కూల్చివేతకు 3,500 కిలోల పేలుడు పదార్థాలను ఉపయోగిస్తామని అధికారులు తెలిపారు. వీటిని టవర్ల పిల్లర్లతో పాటు ఇతర ప్రాంతాల్లో చేసిన 9,400 రంధ్రాల్లో నింపుతామన్నారు.

రియల్ ఎస్టేట్ దిగ్గజం సూపర్‌టెక్ నిర్మించిన 40 అంతస్తుల ట్విన్ టవర్లను కూల్చివేయాలని గత యేడాది ఆగస్టు 31న సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ టవర్లలో 900 ఫ్లాట్లు, 21 దుకాణాలు ఉన్నాయి.

## నవంబర్ నెలాఖరులోగా వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాల్ని పూర్తి చేయాలి

### ప్రతి నెల 20లోగా బిల్లులు పంపిస్తే నిధులు మంజూరు చేస్తాం

### కొత్తగా 175 పీహెచ్‌సీ భవనాల నిర్మాణం

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి ఎంటి కృష్ణబాబు

**సచివాలయం, ఆగస్టు 12,ప్రభాతవార్త:** నవంబర్ నెలాఖరులోగా వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాల్ని పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు స్పష్టం చేశారు. మంగళగిరి ఏపీఐఐసీ భవనంలో శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో కృష్ణబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నవంబర్ నెలాఖరు నాటికి భవన నిర్మాణాల పూర్తికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గడువిచ్చారనా న్నరు. సీఎం ఆదేశాల మేరకు వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం పూర్తి కావాల్సిందేనన్నారు. నిధుల విషయంలో ఆందోళన వద్దని, బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లిస్తామన్నారు. ప్రతి నెల 20 లోగా బిల్లులు పంపిస్తే అంతే త్వరంగా నిధులు మంజూరు చేస్తామనా న్నరు. వర్షాలు, ఇతర కారణాల వల్ల నిర్మాణాల్లో జాప్యం జరుగుతుందన్నారు. భవన నిర్మాణాల క్షేత్ర స్థాయి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తీసుకోవాలని డిఎంహెచ్‌వోలను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు తమ జిల్లా పరిధిలో చేపట్టిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణ పనులను పర్యవేస్తుండాలన్నారు. ప్రతి నెల వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 175 పీహెచ్‌సీ భవనాల నిర్మాణం చేపట్టామని, వాటి నిర్మాణాలు కూడా గడువులోగా పూర్తియ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లును ఆదేశిం చారు. కాంట్రాక్టర్లు ఆసక్తి చూపకపోతే, మరో సారి టెండర్లు పిలిచి కొత్త కాంట్రాక్టర్లకు పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులు అప్పగించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లోనూ మౌలిక వసతుల కల్పనకు సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నార నా న్నరు. కొత్త జిల్లాల డిఎంహెచ్‌వో కార్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు యుద్ద ప్రాతిపదిక చర్యలు చేపట్టాలన్నారు. కార్యాలయాల ఏర్పాటుకు తక్షణం ప్రతిపాదనలు పంపిస్తే, రాష్ట్ర ప్రభుత్వం నిదులు మంజూరు చేస్తుందన్నారు. ప్రస్తుతం వరదలు కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందని, జిల్లా కలెక్టర్‌తో పాటు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫీవర్ సర్వే చేపట్టాలని, దీని వల్ల జ్వరాలు, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధుల హాట్‌స్పాట్‌లును సులభంగా గుర్తించ వచ్చునన్నారు. ప్రజాప్రతి నిధులు, స్వచ్ఛంద సంస్థల సాయంతో కొవిడ్ వ్యాక్సినేషన్‌ను మరింత వేగవంత చేయాలని అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్య దర్శి ఎంటీ కృష్ణబాబు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జె.నివాస్, ఏపీవీవీపి కమీషనర్ డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ యు.స్వరాజ్యలక్ష్మీ, జిల్లా కలెక్టర్లు, డిఎంహెచ్‌వోలు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో మంత్రి కాకాణి, కలెక్టర్

## త్వరలో నెల్లూరులో జాతీయ స్థాయి క్రీడాపోటీలు

### అజాదీకా అమృత్ మహోత్సవ్‌లో మంత్రి కాకాణి వెల్లడి

**నెల్లూరు,ఆగస్టు12 ప్రభాతవార్త-విద్య:** జాతీయస్థాయి క్రీడాపోటీలను త్వరలో నెల్లూరు నగరంలో నిర్వహించేందుకు కృషిచేస్తానని,ఇందుకోసం జిల్లా ఉన్నతాధికారులు ఏర్పాట్లను పూర్తిచేయ్యాలని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా, అంతర్జాతీయ యువజన ఉత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో బాల బాలికలను జిల్లాస్థాయి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, స్విమ్మింగ్, బ్యాడ్మింటన్ క్రీడల్లో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ కెవిఎన్.చక్రదర్‌బాబు, నుడా చైర్మన్ ద్వారకానాద్, జెడ్పీ చైర్మన్ ఆనం ఆరుణమ్మ, కార్పొరేషన్ మేయర్ స్రవంతి, డిఎస్‌డిఓ చీఫ్‌కోచ్ యతిరాజ్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చాలా రోజుల అనంతరం క్రీడాకారుల కలిసి గడపటం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. అలాగేక్రీడాకారులను ప్రోత్సహించటంలో జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉండటం అభినందనీ యమన్నారు.

నెల్లూరు నగరంలో జాతీయస్థాయి క్రీడాపోటీలను నిర్వహించేందుకు కృసిచేస్తామని, ఇందుకోసం కలెక్టర్, జెడ్పీ చైర్మన్ లు ప్రతిపాధలను పంపాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కెవిఎన్.చక్రధర్‌బాబు మాట్లాడుతు నేటి యాంత్రిక జీవితంలో అలసిన దేహాలకు క్రీడలు మనో ఉల్లాసాన్ని కలిగిసా_యన్నారు. ప్రతి రోజు క్రమం తప్పక వ్యాయామంతో శారీరక రుగ్మతులు దూరమౌతాయని పేర్కొన్నారు. అందరూ చిన్న తనంలోనే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని కోరారు. జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతు మంత్రి కాకాణి ఆదేశాల మేరకు త్వరిత గతిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రధాని మెదీ పిలుపు మేరకు అందరూ వారి వారి ఇండ్లపై నేటినుండి 15వరకు జాతీయ జెండాను ఎగురవేసి 75 వసంతాల సంబరాల్లో బాగస్వాములు అవ్వాలన్నారు. మేయర్ స్రవంతి మాట్లాడుతు నగరంలో భారీ స్థాయిలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించటం గర్వకారణమన్నారు. జాతీయస్థాయి పోటీల నిర్వహణకు తమ తరపునుండి అన్నీ సౌకర్యాలు కల్పిస్థామ న్నారు. అనంతరం పోటీలను లాంచనంగా ప్రారంభించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి వారికి బహుమతులు అందజేశారు. తొలుత యువజన దినోత్సవాన్ని పుస్కరించుకుని మంత్రి, కలెక్ట_ర్‌లు వివేకనందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, కోచ్‌లు, డిఎస్‌డిఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించిన గవర్నర్ హరిచందన్



స్వాతంత్ర్య సమరయోధులను సత్కరిస్తున్న ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** భారత స్వాతంత్ర్య ఉద్యమం ప్రపం చదేశాలకు ఆదర్శంగా నిలిచిందని ఏపి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.మహాత్మగారధీజీ నేతృత్వంలో అహింసాయుతంగా సాగిన ప్రజా ఉద్య మం,ఇతర వీరులు చేసిన త్యాగాలు జాతి మరువలేని దన్నారు. 75వ ఏళ్ళ స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలను ప్రధాని నేతృత్వం లో ఆజాదికా అమృతోత్స వంగా నిర్వహిం చుకోవడం ప్రజలందరికి గర్వకా రణ మన్నారు. విజయవాడ నిర్వ హించిన ఆజాది కా అమృతోత్సవం లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పలువురు దివంగత స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానిం చారు.భారత జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య మనుమరాలు సుశీలా దశరథరామ్, స్వాతంత్ర్య సమరయోధులు కోపల్లె హనుమంతరావు మనవడు హనుమంతరావు, కాకాని వెంకటరత్నం మనవడు కాకాని విజయ్ కుమార్, అయ్యదేవర కాళేశ్వరరావు మన వడు ఇవటూరి కృష్ణకుమార్, చింతకా యల బుల్లమ్మ, సత్యనారాయణ దంప తులు కుమారుడు చింతకాయల చిట్టిబాబు, పసల కృష్ణకుమారి అంజలక్ష్మి మనవరాలు బోగిరెడ్డి ఆది లక్ష్మి, పెనుమత్స సుబ్బన్న భార్య శ్యామలను గవర్నర్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ ఆజాదిగా అమృతోత్సవాలు నేటి తరానికి జాతీయ స్ఫూర్తి కావాలన్నారు.మన స్వాతంత్ర్య దేశాన్ని ప్రపంచంలో అతిశక్తివంతంగా చేసుకోవాలన్నారు. ప్రజలంతా 75వ స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంగా ఈ నెల17వ తేది వరకు ప్రతి ఇంటిపై తి వ్రర్ణ పతాకం ఎగురవేయాలన్నారు.మంత్రి జోగి రమేష్,మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్,ఎంఎల్ఏ మల్లాది విష్ణువర్ధన్ రావు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు,పోలీస్ కమి షనర్ క్రాంతి రానా టాటా, రాజ్ భవన్ ఉప కార్యదర్శి సన్యాసిరావు తదిత రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థుల హర్‌ఘర్ తిరంగా భారీ ర్యాలీ





**భీమవరం, ప్రభాతవార్త :** ఎటు చూసినా త్రివర్ణ పతాకం రెపరెపలు.. వేలాది జాతీయ జెండాలను పట్టుకుని దేశ భక్తిని గుండె నిండా నింపుకునో జై భారత్ మాతాకు జై' నినాదాలతో విష్ణు విద్యాసంస్థల విద్యార్థులు చేపట్టిన ర్యాలీ అందరినీ ఆకట్టుకుంది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా విష్ణువిద్యా సంస్థల ఆధ్వర్యంలో వేలాదిగా విద్యార్థులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టారు. భారీ జాతీయ జెండాను ప్రదర్శిస్తూ విద్యా సంస్థల నుండి బివి రాజు సర్కిల్ వరకూ భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో జాతీయ జెండా చేత ˘బట్టుకుని పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్ర మాలతో విష్ణు కళాశాల విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు ఆనాటి స్వాతంత్ర్యపోరాట స్ఫూర్తిని నింపాయి. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మునిచే రెండవ బార్డోలిగా పిలువబడిన భీమవరంలో స్వాతంత్ర్య పోరాట సమయంలో ఎందరో త్యాగాలు చేశారన్నారు. తెలుగు వారు గర్వించదగ్గ మన్యంవీరుడు అల్లూరి మనప్రాంతం వారు కావటం గర్వకారణమన్నారు.బానిసత్వం నుండి విముక్తి కోసం ఎందరో మహనీయులు త్యాగాలతో మనం స్వేఛ్ఛా వాయువులు పీల్చుకోగలుగు తున్నామన్నారు.

## తెలుగుదేశంలో ఆగస్టు అలజడి!

### వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఆగస్టు వచ్చిందంటే చాలు టీడీపీ నేత చంద్రబాబునాయుడుకు, ఆయన అనుచర బృందానికి ఒకటే అలజడి, ఆందోళన, ఆయన కొడుకు లోకేష్, ఇతర నారా కుటుంబ భజన సంఘం సభ్యులకు 27 సంవత్సరాల నాటి ఘటనలే గుర్తు కొస్తున్నాయని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వివరించారు.. ఆగస్టు 15వ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ భారదేశంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఉత్సాహం ఓ పక్క మిన్నంటుతున్నాయన్నారు. అయితే... ఆగస్టుకు సంబంధించిన ఆందోళన, అలజడి మాత్రం చంద్రబాబు, ఆయన భజన బృందంలో కనిపిస్తోందన్నారు. అప్పుడు సొంత పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకి వెన్నుపోటు పొడిచి ఆయన నుంచి అధిఆకరం అడ్డుగోలుగా చంద్రబాబు గుంజుకున్న విషయం టీడీపీ నేతల కళ్లకు కనిపిసో_దన్నారు. చంద్రబాబు బుర్రకు పదునెంతో హైదరాబాద్ హుస్సేన్ సాగర్ సాక్షిగా వైశ్రాయ్ హోటల్ శిబిరం పర్యవసానాలు నిరూపించాయని పేర్కొన్నారు. అప్పటి నుంచి 2004 వేసవి వరకు సాగిన చంద్రబాబు విన్యాసాలు తెలుగుదేశం శ్రేణుల్లో తమ కొత్త నేత తెలివితేటలపై అచంచల విశ్వాసం నింపాయని పేర్కొన్నారు. ఇదంతా పాత కథ, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఏదో ఒడ్డున పడేస్తాడని తెలుగు ప్రజలు 2014లో చంద్రబాబుకు చివరిసారిగా అధికారం అప్పగించారన్నారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా మార్చారు చంద్రబాబు, ఆయన సలహా బృందం సభ్యులు అని పేర్కొన్నారు. అధికారం పోయాక మూడో ఆగస్టు వచ్చిందని వివరించారు. మళ్లీ పాత దిగులు, ఆలోచన, అధికారం లేనప్పుడు ఆగస్టు నెలే చంద్రబాబు బృందానికి అక్రమ చర్యలకు అనుకూల సమయంలా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు వెన్నుపోట్లకు, కుట్రలకు అనువైన ప్రాంతంగా లేదున్నారు. ఇదే టీడీపీ నేతలకు కొత్త పూనకం తెప్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపైనా, రాష్ట్ర ప్రభుత్వంపైనా మతి తప్పి నోటికొచ్చినట్టు అభాండాలు వేస్తున్నారన్నారు.

ప్రజలేమో అసలు ప్రతిపక్షం పిలుపులకు స్పందించడం లేదన్నారు. సంక్షేమాంధ్ర ప్రదేశ్‌లో పచ్చ చొక్కాల ఆటలు సాగడం లేదని, దీంతో వారు పాలకపక్షంపై కులం పేరుతో, అవినీతి పేరుతో నిందలు మోపుతున్నారన్నారు. ఆ ఆగస్టు నెల పూర్తయ్యే వరకు తెలుగుదేశం నేతలకు నిప్పులు మీద కూర్చున్నటి ఉంటోందని పేర్కొన్నారు. అధికారం లేదనే ఆక్రోశంతో వారు చేసే విన్యాసాలు, చెప్పే మాటలు రాజకీయ ఉన్మాదానికి చిహ్నాలు మాత్రమేనని వివరించారు. చంద్రబాబు తొలిసారి గద్దెనెక్కిన రోజు సెప్టెంబర్ ఒకటి వచ్చే వరకు తెలుగుదేశం పిచ్చి చేష్టలకు అంతు ఉండదేమోనని పేర్కొన్నారు. ఇప్పుడు కుట్రలకు, వెన్ను పోట్లకు అవకాశం లేని ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకోవం చంద్రబాబు ముఠాకు పిచ్చెక్కిస్తోందని విజయసాయిరెడ్డి వివరించారు.

## ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు



**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదిలకి వరద నీరు వచ్చిచేరుతుందివ.ఈ నీరుకు దిగువ భారీగా రావడంతో విజయవాడ ప్రకాశ ం బ్యారేజీ వద్ద నీటిమట్టం భారీ పెరిగింది.దాంతో ఇరిగేషన్,కృష్ణా కెనాల్స్ అధికారులు అప్రమత్తమయ్యారు.పున్నమి ఘాట్‌తో సహా అన్ని స్నాన ఘట్టాల వద్దకు సందర్శకులను,భక్తులను అనుమతించడం లేదు. నదికి ఇరువైపులా పోలీసు పికెటింగ్‌ను ఏర్పాటు చేసారు. బ్యారేజీలోని మొత్తం గేట్లును ఎత్తి 4.44లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.కెనాల్స్‌కు నీరును విడుదల చేస్తున్నారు.ఆనకట్టుకు వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో విజయవాడ నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు. కృష్ణలం, భూపెష్ గుప్తా కాలనీ, రామ లింగేశ్వరనగర్ తదితర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసారు.వరద సహాయక శిబిరాల్లో ఆశ్రితులకు అవసరమైన అన్ని మౌలికవసతులు., ఆహారం,పాలు,వైద్యం వంటి మౌలిక సదు పాయాలను ఏర్పాటు చేస్తున్నారు.

## పెరుగుతున్న భక్తులు-సరిపోని గదులు!

### వసతికల్పనకు ప్రత్యామ్నాయంపై టిటిడి దృష్టి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శనం కోసం రోజువారీగా లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుండటంతో వసతికోసం గదులు సరిపోవడం లేదు. కొండపైకి 50వేలమంది భక్తులు వస్తేనే గదులుదొరకని క్లిష్టపరిస్థితులు ఎదురవు తున్నాయి. అలాంటిది 70వేలమంది నుంచి 90వేలమంది వరకు భక్తులు ప్రతిరోజూ తిరుమలకు వస్తుంటే వసతి సౌకర్యం ఏమేరకు కష్టమవుతుందో అర్థమవుతుంది. ఒకప్పుడు రోజుకు 40వేలమంది వరకు వచ్చే భక్తుల సంఖ్య గత రెండు దశాబ్దాలుగా భారీగా రెట్టింపవుతోంది. రోజుకు సరాసరి 90వేలమంది భక్తులు కొండకు చేరుకుంటున్నారు. తిరుమలలో పూర్తిస్థాయిలో అతిధిగృహాలు, కాటేజీ గదులు సుమారు 7వేల వరకు ఉన్నాయి. ఈ గదుల్లో 35వేలమంది వరకు భక్తులు బసచేసే సౌకర్యం ఉంది. ఆ పై భక్తులు తిరుమలకు వస్తే వసతి దొరకని పరిస్థితి. సాధారణరోజుల్లోనేగాక వారాంతంలో భక్తులు లక్షమందికిపైగా చేరుతున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో రోజువారీగా 2వేల వరకు గదులు భక్తులు బుక్‌చేసుకుంటున్నారు. రెండేళ్ళ తరువాత తిరుమలకు భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపయ్యింది. ఎక్కువసంఖ్యలో భక్తులు కొండపైకి వస్తుండటంతో గదిని పొందిన భక్తులు 24గంటల్లో ఖాళీ చేస్తే ఆ తరువాత మరొకరికి గదులు కేటాయించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ప్రత్యేక పర్వదినాల్లో భక్తులు మరింతమంది కొండకు వస్తే ఖాళీస్థలాల్లో, కాటేజీ వరండాల్లో, పార్కుల్లో బసచేయడం తప్ప మరొకటి లేదు. తరచూ భక్తులు గదుల కోసం గంటల తరతడి వేచిఉండాల్సి వస్తోందని టిటిడి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. తిరుమలలో వసతి సదుపాయం పొందుతున్న భక్తులు 180శాతంగా నమోదవుతుండటం గదుల అవసరం ఏమేరకు ఉందో తెలుస్తుంది. ఇప్పటికే తిరుమలకు సాధారణ సర్వదర్శనాలు అనుమతినిస్తున్నారు. ఎలాంటి దర్శన టోకెన్, టిక్కెట్లు లేకున్నా భక్తులకు వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికిఅనుమతించి ,వీలును బట్టి దర్శనం చేయిస్తున్నారు. రానున్న రోజుల్లో టైమ్ స్లాట్ సర్వదర్శనం టోకెన్లు పునరుద్దరణ చేసి జారీ చేసినా దర్శన సమయానికి రెండుగంటల ముందు తిరుమలకు చేరుకుని సాఫీగా ప్రశాంతంగా వెంకన్న దర్శనం చేసుకోవాలని టిటిడి వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

**తిరుపతిలోనూ భక్తులకు వసతిపై దృష్టి:** హిందు భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకునేందుకు ముడుపుకట్టి కొండకు వస్తుంటారు. ఇలాంటి మొక్కుల్లో తమిళనాడు తరువాత కర్నాటక, తెలుగురాష్ట్రాల నుంచి భక్తుల సంఖ్య ఎక్కువగా వుంటుందనేది టిటిడి వర్గాల అంచనా. ఇలా తమ కష్టాలు తీరిన వెంటనే ఉన్నంతలో ఆ దేవుని దర్శనం చేసుకుని మొక్కులు తీర్చు కునేందుకు వస్తుంటారు. ప్రతి భక్త కుటుంబం ఒకరాత్రి తిరుమలలో నిద్రిస్తే తమ మొర ఆ దేవదేవుడు వింటాడని, అంతేగాక పవిత్రమైన పుణ్య క్షేత్రంపై బసచేస్తే తమ కష్టాలు తీరి పోతాయనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సామాన్య భక్తులు రద్దీకి తగ్గట్లు తిరుపతిలోనూ భక్తులకు వసతి కల్పించే యోచనతో టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ఇప్పటికే తిరుపతిలో శ్రీనివాసం, మాధవం. విష్ణునివాసంతోబాటు ఉచిత సత్రాలు ఉన్నాయి. ఈ అన్నిచోట్ల సుమారుగా 20వేలమందికి పైగా భక్తులు బస చేయవచ్చు. ఇక్కడ గదులు కూడా టిటిడి నిర్వహణ భేష్‌గా వుంటుంది. మరీ తిరుమలలో నూతన భవనాలు, అతిధిగృహాల నిర్మాణానికి ప్రభుత్వం, హైకోర్టు అనుమతిలేకపోవడంతో అందుబాటులో ఉన్న వసతి సదుపాయాలపై భక్తులు ఆధారపడక తప్పడంలేదు.



## తిరుమలలో వైభవంగా శ్రావణ ఉపకర్మ

**తిరుమల,ఆగస్టు 12ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన శ్రావణ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీకృష్ణస్వామిని భూవరాహస్వామి ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్ళారు.అక్కడ ఆలయంలో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం, పసుపు విశేషసుగంధద్రవ్యాలతో కలిపి అభిషేకం చేశారు. అనంతరం శ్రీకృష్ణ స్వామి వారికి నూతన యజ్ఞోపవీతం సమర్పించి ఆస్థానం నిర్వహించారు. అక్కడ నుంచి మళ్లీకృష్ణస్వామిఊరేగింపుగా మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఓ ఎం.రమేష్‌బాబు, అర్చకులు పాల్గొన్నారు.



మృత్యుంజయస్వామికి వెండిఉరువులను అందిస్తున్న అమెరికా వాసులు

## మృత్యుంజయస్వామి, పాతాళ వినాయకునికి వెండి కిరీటం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవుళ్ళకు దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులు వితరణలో ఇస్తున్నారు. గతంలో మూల విరాట్టుకు బంగారు ఆభరణాలను అందించిన భక్తులు ప్రస్తుతం పరివార దేవతలకు వెండి తొడుగులు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం ఆలయంలో వెలసిన మహిమాన్వితమైన మృత్యుంజయస్వామి అలాగే ఆలయ పురాణంలో ప్రముఖంగా పేర్కొన్న పాతాళ వినాయకునికి అమెరికా వాసులు సుమారు రూ.6లక్షల విలువ చేసే వెండి ఉరువులు అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆమెరికా సంయుక్త రాష్ట్రాల్లో స్థిర పడిన తెలుగు వారు సీతామహాలక్ష్మీ కుటుంబసభ్యులతో ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శించుకున్నారు. గతంలో కూడా వారు శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకొని మొక్కులు మొక్కుకున్నారని తెలిసింది.ఈ నేపథ్యంలో శుక్రవారం మొక్కులు తీర్చుకొనుటకు వచ్చినట్లు వివరించారు. సీతామహాలక్ష్మీ సుమారు రూ.6లక్షల విలువ కల్గిన వెండి నాగపడగలను తయారు చేయించి తెచ్చారు.దానిని ఆలయధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబులకు అందించారు. అలాగే పాతాళ వినాయకునికి మరో వెండి ఉరువులు అందించారు.ఈ కార్యక్రమాలలో ధర్మకర్తల మండలి సభ్యులుమున్నారాయల్, జయ శ్యామ్ రాయల్ ప్రత్యేకాహ్వానితులు పవన్‌కుమార్, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, గోవిందరెడ్డి, గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దాతలకు ధర్మకర్తల మండలి తరఫున ప్రత్యేకాశీర్వచనాలు, దేవస్థానం తరుఫున తీర్థ ప్రసాదాలు అందించారు. నూతనంగా అందించిన వెండి తొడుగులను స్వామి అమ్మవార్ల పాదాల చెంత ఉంచి పూజలు జరిపి మృత్యుంజయస్వామికి అలంకరించారు.



సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న ఎంపీడీవోల సంఘం నాయకులు

## 237 మంది ఎంపిడిఒలకు డిప్యూటీ సిఇఒలు,డిడిఒలుగా ఒకే సారి పదోన్నతి

### సిఎం జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీడీవోల సంఘనాయకులు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 237 మంది ఎంపీడీవోలకు డిప్యూటీ సీఈవోలు,డీడీవోలుగా ఒకే సారి పదోన్నతిని కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వీరంతా దాదాపు 25 ఏళ్ల పదోన న్నతి కోసం ఎదురు చూస్తున్నారు.తమకు అనుహ్యంగా పదోన్నతిని కల్పించిన సీఎం జగన్‌కు రాష్ట్ర ఎంపీడీవోల సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు హర్ష ప్రకటించారు.వారు నేడు సీఎం జగన్‌ను కలుసుకుని ఆయనకు ఉచితరీతిన కృతజ్ఞతలు తెలిపారు.సీఎం జగన్‌ను వారు ఘనంగా సత్కరించారు.పాదయాత్ర, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఏపీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి, ఎంపీ డీవోల సంఘం అధ్యక్షుడు వై.బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి జీవీ నారాయణరెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షుడు కె,శ్రీనివాసరెడ్డిడ్డి, కన్వీనరు కెఎన్‌వీ ప్రసాదరావు, సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరావులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## విద్యాసంస్థలకు రెండో శనివారం శెలవు రద్దు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ నెల 13వ తేది సెకండ్ సాటర్‌డే శెలవును రద్దు చేసింది.భారత 75వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆజాదీ కా అమృతోత్సవాలను ఈ నెల 15న ఘనంగా నిర్వహించడానికి, విద్యార్థులందరి భాగస్వామ్యాన్ని పెంచడానికి సన్నాహ కార్యక్రమాల కోసం ఈ నెల 13వ తేది రెండో శనివారాన్ని పనిదినంగా పరిగణిస్తూ పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడి యట్ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ అయ్యాయి.75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న పెద్ద ఎత్తున సంబరాన్ని నిర్వహించడానికి ఆజాదీ కా అమృతోత్సవాల పేరిట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కార్యక్రమాలను రూపొందిం చారు.ఈ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో హర్‌ఘర్ జెండా కార్యక్రమం చేపట్టారు. పలు కార్యక్రమాలకు రూపకల్పన చేసారు.ఈ నెల 13,14 తేదిలు రెండో శని వారం,ఆదివారం సెలవు దినాలుగా ఉండడంతో సన్నాహక కార్యక్రమాలకు ఆటం కంగా మారింది.విద్యార్థులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రిహార్సల్ వంటివి చేయించాల్సి ఉంటుంది. అందుకని రెండో శనివారం సెలవు దినాన్ని పని దినంగా కొనసాగించాని పాఠశాల విద్యాశాఖ, ఇంటరీ ్మడియట్ విద్యాశాఖ కమిషనర్లు ఎస్,సురేష్‌కుమార్,ఎంవి శేషగిరిబాబులు ఉత్తర్వులు జారీ చేసారు. జూనియర్ కాలేజీలకు రెండో శనివారానికి బదులు మూడో శనివారాన్ని సెలవు దినంగా ప్రకటించాలని ఇంటర్మీడియట్ విద్యాకమీషనర్, రీజినల్ జాయింట్ డైరెక్టర్లుకు ఉత్తర్వుల్లో సూచించారు.

## అనంతబాబు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన కోర్టు

**రాజమహేంద్రవరం,ఆగస్టు 12, ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మాజీ డ్రైవర్ హత్య కేసులో నిందితుడు, అధికార పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల పిటిషన్‌ను శుక్రవారం తిరష్కరించింది.ఆగష్టు 16న బెయిల పిటిషన్‌పై వాదనలు వినే అవకాశం ఉన్నట్లు తెలిసింది.శుక్రవారం కోర్టుకు హాజరైన అనంతబాబు.అనంతబాబుపై ఉన్న రిమాండ్ గడువు శుక్రవారంతో ముగియడంతో ఆగష్టు 26 వరకు రిమెండ్ పొడిగిస్తూ కోర్టు ఆదేశాలు.హత్య కేసుపై పోలీసులు ఛార్జ్‌షీట ఫైల్ చేయకుండా మీనమేషాలు లెక్కపెడుతూ నిందుతుడికి బెయిల్ వచ్చేలా సహకరిస్తున్నారని ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు ఆరోపించారు.ఈ నెల 20లోపు చార్జ్‌షీట ఫైల్ చేయని పక్షంలో నిందితుడు అనంతబాబుకి బెయిల్ వచ్చే అవకాశం ఉందని న్యాయవాది సుబ్బారావు తెలిపారు.

# ఎన్‌బికె 108 సమాచారం





'నటసింహ' నందమూరి బాలకృష్ణ, డబుల్‌బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి తొలిసారిగా తొలిసారిగా జతకడుతున్న క్రేజీ కాంబినేషన్‌కు సర్వం సిద్ధమైంది.. ఎన్‌బికె 108 వర్కింగ్ టైటిల్‌తో ఈచిత్రాన్ని బాలకృష్ణ పుట్టినరోజున అధికారికంగా ప్రకటించారు.. ఈ క్రేజీ ప్రాజెక్టును షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది భారీ బడ్జెటంతో నిర్మించనున్నారు. ఈచిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నారు.. షైన్‌స్క్రీన్స్ నిర్మాణంలో బాలకృష్ణ, అనిల్ రావిపూడి, థమన్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రమిది.. ఈ సందర్భంగా త్వరలో బాం బార్డింగ్.. అంటూ ప్రాజెక్టు షూటింగ్ ప్రారంభించటానికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేశారు.. మాస్ పల్స్ తెలిసిన దర్శకుడు అనిల్ రావిపూడి బాలకృష్ణకోసం విభిన్నమైన మాస్ స్క్రిప్టును సిద్ధం చేశారు.. ఇందులో బాలయ్య మునుపెన్నడూ చూడని పాత్రలో కన్పించనున్నారు..

# టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఆహ్వానం



'దర్శకధీరుడు' రాజమౌళి మరో అరుదైన ఖ్యాతిని దక్కించు కున్నారు. ప్రఖ్యాత టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌లో తెలుగు సినిమా గురించి తన సినీ కెరీర్ గురించి రాజమౌళి ప్రసంగించటానికి ఆహ్వానం అందుకున్నారు. కెనడాలో ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనుంది. దీనికి ప్రపంచ వ్యాప్తంగా టాప్‌క్లాస్ టెక్నీషియన్లు హాజరుకానున్నారు.. ప్రస్తుతం భారతీయ సాంకేతిక నిపుణుడి కేటగిరీలో ఆహ్వానం అందుకున్న ఏకైక వ్యక్తిగా నిలిచారు.

# నా కల ఫలించింది: విష్



పాన్‌ఇండియా స్టార్ విజయ్ దేవరకొండ, సౌత్ బ్రేకింగ్ డైరెక్టర్ పూరీజగన్నాథ్ క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టు లైగర్. ఈనెల 25న విడుదల కాబో తోంది.. మైక్ టైసన్ ఈచిత్రంతో ఇండియన్ సిని మాలో ఎంట్రీ ఇస్తు న్నారు.. ఈచిత్రంపై దేశవ్యాప్తంగా అంచనాలు భారీగా ఉన్నాయి.. ఈసందర్భంగా ఇందులో విలన్ పాత్రలో నటిం చిన నటుడు విష్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాట ల్లోనే.. పూరిగారిని కలవక ముందే ఆయన సినిమాలకు అడిక్ట్ అయ్యాను.. కాలేజ్ ఎగ్గొట్టి సినిమాలు చూస్తుండే వాడిని..నా మార్షల్ ఆర్ట్స్ వీడియోలు చూసి నన్ను పిలిచారు.. 20 15లో ఆయన్ని కలిశా... అపుడు లైగర్ ప్రాజెక్టు చేద్దామని టచ్‌లో ఉందామని చెప్పారు.. ఆయ న మెహబూబా, ఇస్మార్ట్‌శంకర్, రొమాంటిక్ చిత్రా లు చేశాను.. ఎట్టకేలకు లైగర్‌తోనా కల నిజ మైంది. పూరిగారు విజయ్‌దేవరకొండ, రమ్యకృష్ణ, మైక్ టైసన్, ఒక డ్రీం కాంబినేషన్..చాలా అదృష్టంగా భావి స్తున్నా. చాలా కాలంగా మార్షల్ ఆర్ట్స్‌లో ఉన్నా.. నిరంˆర శ్రమ ఉంటుంది.. అలాగే నటనపై కూడ చాలా హోం వర్క్‌చేశా... ఇపుడు లైగర్ లాంటి పాన్‌ఇండియా మూవీలో చేయటం గొప్ప సంతోషాన్ని ఇచ్చింది.. ఈచిత్రంలో చాలా అహంకారిగల ఫైటర్ రోల్ చేస్తున్నా.. విజయ్ నా పాత్రల మధ్య శత్రుత్వం ఏమిటనేది సినిమాచూస్తే తెలుస్తుంది.. ఈచిత్రం స్పోర్ట్స్ డ్రామా కాదు.. లైగర్ పక్కా మాస్ మసాలా యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్..ఇంటర్ తర్వాత ఇండస్ట్రీకి వచ్చా.. ఈప్రయాణం అంత తేలికగా జరగలేదు.. చాలా ఎత్తుపల్లాలు చూశాను.. కానీ నా ఈ జర్నీని ఎంజాయ్ చేశాను.. నేను సింపతీ కోరుకోను.. అయితే కష్టపడి వచ్చాను. కాబట్టి ఎవరైనా ప్రతిభ ఉండి, హార్డ్‌వర్క్ చేస్తున్నవారిని ప్రోత్సహించాలనుకుంటాను.




# 'ప్రేక్షకులకు పాదాభివందనం'

దుల్కర్ సల్మాన్, మృణాళ్ ఠాకూర్ నటించిన తాజా చిత్రం సీతారామం.. ఇందులో రష్మిక మందన్న కీలకపాత్రలో నటిం చింది.. వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతా కంపై ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. హనురాఘవపూడి దర్శకత్వం వహించారు.. ఈనెల 5న ఈచిత్రం విడుదలైన హిట్ టాక్ సొంతం చేసుకుంది.. ఈనేపథ్యంలో యూనిట్ మీడియా సమావేశం నిర్వహించింది.. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ హీరో అక్కినేని నాగార్జున మాటాడుతూ, అశ్వినీదత్‌గారు అద్భుతమైన సినిమాలను నిర్మించారని అన్నా రు.. సీతారామం చూసి చాలా జలసీ ఫీలయ్యానని అన్నారు.. తనకు రావాల్సి రోల్ దుల్కర్‌కి వెళ్లిందని (నవ్వుతూ)అన్నారు.. గీతాంజలి, సంతోషం, మన్మథుడు రోజులు గుర్తుకొచ్చాయన్నారు..



. సీతారామం విజయం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రొమాన్స్ మళ్లీ తెరపైకి వచ్చిందన్నారు.. దర్శకుడు ఈచిత్రాన్ని చాలా అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు.. ఈచిత్రాన్ని ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులు మరోసారి కృతజ్ఞతలు అని అన్నారు.

దుల్కర్‌సల్మాన్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. కార్యక్రమంలో మృణాల్ ఠాకూర్, దర్శకుడు హను రాఘవపూడి, నిర్మాత అశ్వనీదత్, ఎన్వీ ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

# మాస్ ట్రీట్.. కోకా.2.0

విజయ్ దేవరకొండ తాజా పాన్‌ఇండియా మూవీ లైగర్.. ఈచిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచ నాలు నెలకొన్నాయి. ఈచిత్రం ఈనెల25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఈచిత్రంలో అనన్యపాండే హీరోయిన్‌గా నటిస్తోంది.. పూరి కనెక్ట్స్ , ధర్మప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తు




న్నాయి.. ఈచిత్రం నుంచి ఇటీవల విడుదలైన రెండు పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.. కాగా తాజాగా శుక్రవారం ఈ మూవీ నుంచి కోకా 2.0 అనే పల్లవితో సాగే సెలబ్రేషన్ వీడియో సాంగ్‌ను యూట్యూబ్‌లో రిలీజ్ చేశారు.. భాస్కరభట్ల సాహిత్యం అందించి ఈ మాస్ బిట్ సాంగ్‌ను రామ్ మిరియాల, గీత మాధురి ఆలపించారు.. విజువల్‌గా అదిరిపోవటంతో ఈసినిమాపై మరింత ఆసక్తి పెంచేసింది.. మంచి వ్యూస్‌తో సాంగ్ సాగుతోందని మేకర్స్ ప్రకటించారు..

# వరలక్ష్మీశరత్ కుమార్ టైటిల్ రోల్



సుమంత్ సైలేంద్ర, మేఘా ఆకాష్ జంటగా లంకా శశిధర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం ' ఓం శ్రీ కనకదుర్గ' ఈచిత్రం పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.. నెక్స్‌జెన్ పిక్చర్స్ పతాకంపై లంక ఫణిధర్ సమర్పిస్తున్నారు.. ఫిలింనగర్ దైవసన్నిధానంలో జరిగింది. ఈచిత్రంలో గాడెస్ కనకదుర్గగా వరలక్ష్మీశరత్‌కుమార్ నటించటం విశేషం...ముఖ్యఅతిథులుగా అంబికాకృష్ణ, డిఎస్‌రావు, సైలేంద్రబాబు, మురళీమోహన్, గోపీ ఆచంట, రాము ప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, శివశక్తి దత్త నరసింహరాజు, డాక్టర్ ప్రదీప్ జోషి తదితరులు పాల్గొన్నారు.. అనంతరం నిర్మాత స్క్రిప్టు అందించగా, అంబికా కృష్ణ హీరో హీరో యిన్లపై తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. నిర్మాత డిఎస్ రావు కెమెరా స్విచ్చాన్ చేశారు.. డైరెక్టర్ అసోసియేషన్ కాశీ విశ్వనాథ్ గౌరవ దర్శకత్వం వహించారు.. మురళీమోహన్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా తెరకెక్కిస్తున్నారని అన్నారు. చాలా ముఖ్యమైన పాత్రను ఇందులో చేస్తున్నానని, మంచి టైటిల్‌తో మంచి మనసు ఉన్న మనుషులతో వస్తున్న ఈచిత్రం యూనిట్ అందరికీ మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర నిర్మాత, దర్శకుడు లంకా శశిధర్ మాట్లాడుతూ, ఇది తన తొలిచిత్రమన్నారు. భారీ గ్రాఫిక్స్‌తో లవ్ ఎంటర్‌టైనర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోందన్నారు.. క్రియేటివ్ హెడ్ లంకా శివశంకర్ ప్రసాద్, లంకా ఫణిధర్, డాక్టర్ ప్రదీప్ జోషి, హీరో సుమంత్ సైలేంద్ర, హీరోయిన్ మేఘా ఆకాష్ నరేష్ అమరనేని, హర శ్రీనివాస్, చిత్ విజయ్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# 'దిల్ వాలా' చిత్రం ప్రారంభం

హిట్ చిత్రాల దర్శకుడు వీరభద్రం చౌదరి దర్శకత్వంలోనరేష్ అగస్త్య హీరోగా డెక్కన్ డ్రీమ్ వర్క్సన్స బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం దిల్ వాలా.. ఈచిత్రాన్ని నభిషేక్,తూము నర్సింహం పటేల్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలు శుక్రవారం జరిగాయి.. ముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. హీరో అల్లరి నరేష్ స్క్రిప్టును అందించారు. నటుడు ఆలీ కెమెరా స్విచ్చాన్‌చేశారు. అనంతరం దర్శకుడు వీరభద్రం మాట్లాడారు.. నేను



కథ చెప్పగానే అంగీకరించిన నరేష్ అగస్త్యకు థాంక్స్ అన్నారు.. శ్వేత అవస్తి మంచి నటి అన్నారు. మెరిసేమెరిసే సినిమా చూసి శ్వేతను ఈచిత్రంలో హీరో యిన్‌గా ఎంపిక చేశామని అన్నారు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు.. అందరూ మంచి టెక్నీషియన్లు ఈ సినిమాకు పనిచేస్తున్నారని, ఇందు లో కీలక పాత్రలో రాజేంద్రప్రసాద్‌గారు నటిస్తున్నారని తెలిపారు.. సెప్టెంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్‌కానుందని, శరవేగంగా పూర్తిచేసి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామన్నారు. అందరూ ఈచిత్రాన్ని సక్సెస్ చేస్తారని భావిస్తు న్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నరేష్ అగస్త్య, నిర్మాత నభిషేక్ , శ్వేత అవస్తి, ఆలీ రాజా మాట్లాడారు.

# హిస్టరీ వర్సెస్ మైథాలజీ

**నిఖిల్ తాజా చిత్రం 'కార్తికేయ-2'... పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై ఈచిత్రం రూపొందుతోంది.. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు.. కార్తికేయకు సీక్వెల్‌గా టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సం యుక్తంగా నిర్మిస్తున్నారు.. .ఆగస్టు 13న ఈచిత్రం థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఈ సందర్భంగా హీరో నిఖిల్ మీడియాతో మాట్లాడారు**



చందు మొండేటి గారి లైన్ చెప్పిన తర్వాత పార్ట్1 కంటే బాగుండాలని చెప్పటంతో 2016లో చందు ఈ కథ చెబితే 2022లో రిలీజ్ అవుతోంది.. పాండమిక్ కారణంగా లేట్ అవ్వటంతో రెండున్నర సంవత్సరాల తర్వాత సినిమా రాబోతోంది.. ఇందులో నేను ఒక ఫుల్‌టైం డాక్టర్‌గా పార్ట్‌టైం డిటెక్టివ్‌గా నటిస్తున్నాను.. ఎక్కడైనా ఏదైనా ప్రాబ్లమ్ ఉంటే దాన్ని అడ్వెంచర్ చేయటానికి వెళ్లేక్యా ర్టర్‌లో నటిస్తున్నాను. ఈ మూవీ హిస్టరీ వర్సెస్ మైథాలజీగా తీయటం జరిగింది.. ప్రతి సీన్‌కు ఒక మీనింగ్ ఉంటుంది. మిస్టరీ సస్పెన్స్ థ్రిల్లింగ్‌గా ఉంటుంది.. దేవుడు ఉన్నాడా.. లేదా అనే వారికి ఈ సినిమా నచ్చుతుంది.. దేవుడంటే ఏంటి అనేది ఈ చిత్రంలో చూపించటం జరిగింది.. కొన్ని సీన్స్ కొండల్లో చేయటం జరి గింది.. చాలా మంది కొండల్లో అంటే గ్రాఫిక్స్ పెడతారు. కానీ మేం పాండమిక్‌కు ముందు పాండమిక్‌కు తర్వాత కూడ వెళ్లి కొండల్లోనే రియల్‌గా వెళ్లి చేయటం జరిగింది.. మూవీ కొత్త నార్త్ ఇండియాలో జరుగుతుంది.. కాబట్టి అను పమ్‌ఖేర్ గారిని తీసుకో వటం జరిగింది.. ఆయన చాలా గ్రేట్ పర్సన్.. ఆయనతో నేను చేస్తున్న కొన్ని సీన్స్ అంటే భయమేసింది.. ఆయన చాలా పెద్ద యాక్టర్ అయిన ఆకూడ ఎటువంటి ఇబ్బంది పడకుండా నార్మల్‌గానే యాక్ట్ చేయటం జరిగింది.. ఇందులో అనుపమ పరమేశ్వరన్‌ను ఎపుడు చూడని విధంగా ఈసినిమాలో చూస్తారు.. తను ఎక్స్‌లెంట్ యాక్ట్రెస్.. ఇందులో నటించిన వారందరూ ఎంతో డెడికేటెడ్‌గా నటించారు.. అడ్వెంచర్ కథలైన టిన్‌టిన్ బుక్స్ అంటే చాలా ఇష్టం.. చందుకూ కూడ చాలా ఇష్టం.. ఈ బుక్స్‌ను నేను బాగా చదివేవాడిని.. ఈ మూవీని అన్ని భాషల్లోకి డబ్ చేస్తున్నాం.. వేరే లాంగ్వేజెస్‌లో రిలీజ్ అవ్వటం ఇదే నా మొదటి సినిమా. కాల భైరవ చాలా మంచి సంగీతం అందించారు. ప్రస్తుతం విలన్ క్యారెక్టర్ అనేది మర్చిపో వాల్సిం దే.. ఎందుకంటే బ్యాట్స్‌మెన్ మూవీ తీసుకుంటే అందులో హీరో, విలన్‌కు ఇద్దరికీ ఈక్వల్ క్యారెక్టర్లు ఉంటాయి.. కాబట్టి మంచి క్యారెక్టర్లు వస్తే తప్పకుండా చేస్తాను.. నా కెరీర్ స్లోగా పైకి వెళుతుంది తప్ప ఇప్పటి వరకు డౌన్ కాలేదు.. ప్రస్తుతం నేను హ్యాపీగా ఉన్నాను.

# 'బేబీ' మూవీ డబ్బింగ్ స్టార్ట్

యువ హీరో ఆనంద్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం బేబీ... ఈచిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్‌కెఎన్, దర్శకుడు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. సాయిరాజేష్



దర్శకత్వం వహిస్తున్నారు.. విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈసినిమా డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభించారు.. న్యూఏజ్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతోంది.. బేబీ మూవీ చిత్రీకరణ తుదిదశలో ఉంది. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ మొదలుపెట్టారు. త్వరలో సినిమాను విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# శరణ్‌కుమార్ 'మిస్టర్ కింగ్'



గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత, సుప్రసిద్ధ దర్శకు రాలు దివంగత విజయనిర్మల మనుమడు శరణ్ కుమార్ హీరోగా పరిచయం అవు తున్నారు.. సీనియర్ నటుడు నరేష్ అల్లుడు శరణ్‌కుమార్ హీరోగా మిస్టర్ కింగ్ చిత్రం తెర కెక్కుతోంది.. ఈ చిత్రాన్నిహన్విక క్రియేషన్స్ పతాకంపై బిఎన్ రావు నిర్మిస్తున్నారు.. శశిధర్ చావలి దర్శకత్వం వహిస్తున్నారు.. మెలో డీ బ్రహ్మ మణిశర్మ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి సిన్ని సిన్ని పాట లిరికల్ వీడియోను యూనిట్ విడుదల చేసింది.. వినగానే ఆకట్టు కునే క్యాచీ ట్యూన్‌తో ఈ పాటను యూత్‌ఫుల్ నెంబర్‌గా మణిశర్మ అం దించారు.. క్రేజీ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ ఎనర్జిటిక్‌గా ఆలపించారు.. భాస్కరభట్ల సాహిత్యం అం దించారు. యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.

# దేశం కంటే ఐపిఎల్ మ్యాచ్‌లకే వెస్టిండీస్ ఆసక్తి

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ క్రికెటర్లు తమ దేశం కంటే బయటిదేశాలు నిర్వహించే లీగ్స్‌లోనే ఎక్కువగా కనబడుతుంటారు. కారణం సొమ్ములు రాబడి ఎక్కువ ఉండటమే. విండీస్‌కు ఆడితే వచ్చే డబ్బుతోపోలిస్తే ప్రైవేట్ లీగ్స్‌లో ఆ సొమ్ము రెండురెట్లు ఎక్కువ ఉంటుంది. అందుకే క్రిస్‌గేల్, డ్వేన్‌బ్రావో, కీరన్‌పోలార్డ్, ఆండ్రీ రస్సెల్, సునీల్‌నరైన్ ఇలా చెప్పుకుంటూ పోతుంటే పెద్ద జాబితా తయారవుతుంది. మొత్తంగా చెప్పాలంటే ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్న వివిధ క్రికెట్ లీగ్స్ అందరికంటే ఎక్కువగా కనడబడేది కరీబియన్ క్రికెటర్లే. మన ఐపిఎల్‌తోనూ వారికి విడదీయరానిబంధం ఉంది.

డబ్బులు ఎక్కువ వస్తాయంటే అవసరమనుకుంటే జాతీయ జట్టుకు ఆడటాన్ని కూడ పకనపెట్టేందుకు విండీస్ ఆటగాళ్లు ప్రాధాన్యతనిస్తారు.అందుకే టి20ఫార్మాట్‌లో రెండుసార్లు ఛాంపియన్ అయినా ఆజట్టులో ఎప్పుడూ నిలకడ ఉండదు. ఈ మధ్య కాలంలో అది మరోసారి నిరూపితం అయింది. ఇటీవలే భారత్‌తో జరిగిన టి20 సిరీస్‌లో 4:1తేడాతో దారుణ ఓటమిని మూటగట్టుకుంది. ఈ క్రమంలోనే విండీస్ జట్టుకోచ్ ఫిల్ సిమ్మన్స్ రెండురోజులక్రితం దేశానికంటే విదేశీ లీగ్స్‌కే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్న కొందరు క్రికెటర్లపై వ్యంగ్యోక్తులు విసిరాడు. వెస్టిండీస్‌కోసం కాస్త ఆడండయ్యా అంటూ మేం ప్లేయర్లను అడుక్కోవాలని అనుకోవడంలేదు. ప్రపంచ వ్యాప్తంగా ఫ్రాంచైజీ ఆధారిత లీగ్‌లు ఆడుతున్న ఆండ్రీ రస్సెల్ సునీల్ నరైన్ తదితర స్టార్లు జాతీయ జట్టుకు ముఖం చాటేస్తున్నారు. అక్టోబరులో జరిగే టి20 ప్రపంచకప్‌కోసం వెస్టిండీస్ జట్టులో ఉత్తమ ప్లేయర్లను బరిలోకి దించడానికి బోర్డు తీవ్రంగా కష్టపడుతున్నప్పటికీ చాలామంది క్రికెటర్లు డబ్బుకోసం ఫ్రాంచైజీ లీగ్‌కే మొగ్గుచూపిస్తున్నారు. ఇంకొంతమంది గాయాలతో జట్టుకు అందుబాటులో ఉండటంలేదంటూ అవాస్తవాలు చెపుతూ తప్పించుకుంటున్నారు. దీనితో మాకు వేరేమార్గం లేకుండా పోయింది. ఈ విషయంలో ఎవ్వరూ ఏమీ చేయలేరని, స్టార్‌ప్లేయర్లు తన జాతీయ జట్టుకోసం ఆడాలన్న తపన ఉంటేనే మార్పువస్తుందని ఆయన అన్నాడు. అందుకు తగ్గట్లు వాళ్లు కొన్ని లీగ్‌లను వదులుకుంటే తప్పితే ఏంచేయలేనిపరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తంచేసాడు.

సిమ్మన్స్ వ్యాఖ్యలపై విండీస్‌ప్లేయర్ ఆండ్రీ రస్సెల్ ఘాటుగా స్పందించాడు. ఇలాంటిది వస్తుందని నాకుముందే తెలుసు. కానీ ఇపుడున్న పరిస్థితుల్లో సైలెంట్‌గా ఉండటమే మంచిది అంటూ క్యాప్షన్ జతచేసి కోపంతో ఉన్న ఎమోజీలను షేర్‌చేసాడు. రసెల్ కామెంట్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇక రసెల్ వెస్టిండీస్ తరపున 67 టి20ల్లో ఆడాడు. చివరిసారి వెస్టిండీస్ తరపున టి20 ప్రపంచకప్ 2021లో పాల్గొన్నాడు. అయితే యుఎఇ వేదికగా జరిగిన ఆప్రపంచకప్‌లో వెస్టిండీస్ దారుణప్రదర్శన చేసింది. రసెల్‌మాత్రమే కాదు. సునీల్ నరైన్‌కూడా 2019నుంచి జాతీయ జట్టుకు రెగ్యులర్‌గా అందుబాటులో ఉండటం గాయాల సాకులు చెప్పి డబ్బులు బాగా వచ్చే ఐపిఎల్,బిగ్‌బాష్ లీగ్, కరీబియన్ లీగ్‌ల్లో ఆడుతూ బిజీగా గడుపుతున్నాడు.






## 34 యేళ్లకే అభినవ్ బింద్రా రిటైర్మెంట్

**ముంబై:** 34 ఏళ్లవయసులోనే షార్ప్‌షూటర్ అభినవ్ బింద్రా రిటైర్మెంట్‌ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అయితే తన రిటైర్మెంట్‌కు ముందు జరిగిన 2016 రియో ఒలింపిక్స్‌లో పాల్గొనప్పటికీ అభినవ్ బింద్రా పతకం సాధించలేకపోయాడు. అసలు బింద్రాపేరుచెపితేనే ముందు 2008 బీజింగ్ ఒలింపిక్స్ గుర్తుకువస్తుంది. షూటింగ్‌లో గెలుచుకున్న స్వర్ణపతకం అది. ఒలింపిక్స్ వ్యక్తిగత విభాగంలో భారత్‌కు స్వర్ణంతెచ్చిన తొలి అథ్లెట్‌గా బింద్రా చరిత్ర సాధించాడు. బర్మింగ్‌హామ్ వేదికగాజరిగిన 22వ కామన్‌వెల్త్‌గేమ్స్‌లో భారత్‌ప్రదర్శనపై ప్రశంసలు కురిపించాడు. ఈసారి గేమ్స్‌లో 61 పతకాలుసాధించిన భారత్ అథ్లెట్లను బింద్రా అభినందించాడు. బింద్రా ట్వీట్‌చేసిన కొద్దినిమిషాలకే ఒక అభిమాని మీరు ఇంత తొందరగా రిటైర్ అవడానికి గల కారణాలు ఏమిటో చెపుతారా అని అడిగాడు. బింద్రా జవాబుగా మూడు ముక్కల్లో ముగించాడు. నా నైపుణ్యం మసకబారినట్లుగా ఉందని, ఒకసారి పతకం తెచ్చాను. ఇంకోసారి దేశానికి పతకంతేవాలన్న నాకళ ఫెయిల్ అయింది. 34 ఏళ్లవయసులో రిటైర్మెంట్ ఇచ్చానంటే కొత్తవాళ్లకు అవకాశాలు కోసమే. ఈరోజుల్లో మనభారత్‌లో యంగ్ టాలెంట్ విరివిగా ఉంది. ప్రోత్సహించడమే మనలక్ష్యం దానిని పాడుచేయద్దని అందుకే గౌరవంగా తప్పుకుంటున్నట్లు ట్వీట్‌చేసాడు.

## యుఎఇ టి20 లీగ్‌కు ముంబయి ఎమిరేట్స్ జట్టు రెడీ



**న్యూఢిల్లీ:** ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ యుఎఇలో జరిగే ఇంటర్నేషనల్ టి20 లీగ్‌లో ఓటీంను కొనుగోలుచేసి ఆటీమ్‌కు ఎంఐ ఎమిరేట్స్ అని పేరుపెట్టిన సంగతి తెలిసిందే. ఇక తొలి ఎడిషన్‌లో ఎంఐ ఎమిరేట్స్ తరపున పాల్గొనే ప్లేయర్లను మేనేజ్‌మెంట్‌ప్రకటించింది. కీరన్ పోలార్డ్, డ్వేన్‌బ్రావో, నికోలస్ పూరన్ లాంటి దిగ్గజ వెస్టిండీస్ స్టార్లతోపాటు న్యూజిలాండ్‌కు చెందిన ట్రెంట్ బౌల్ట్, దక్షిణాఫ్రికా లెగ్‌స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్ లాంటి మ్యాచ్‌మలుపుతిప్పే బౌలర్లుకూడా ఉన్నారు. అలాగే ఇటీవల దిహండ్రెడ్‌లీగ్‌లో తొలిసెంచరీని సాధించిన ఇంగ్లండ్ ప్లేయర్ విల్‌స్మీడ్‌కూడా టీమ్‌లోఉన్నాడు. ముంబై ఇండియన్స్ వెబ్‌సైట్‌లో టీమ్‌ప్లేయర్ల లిస్టును ప్రకటించింది. ముంబై ఇండియన్స్ తరపున ఆడిన కొందరు ప్లేయర్లతోమరికొందరు కొత్తస్టార్లు ఎంఐ ఎమిరేట్స్ జట్టులో చేరారు. ఎమిరేట్స్ జట్టులో కీరన్‌పోలార్డ్, డ్వేన్‌బ్రావో, నికోలస్ పూరన్, ట్రెంట్ బౌల్ట్, ఆండ్రీ ఫ్లెచర్, ఇమ్రాన్‌తాహిర్, సమిత్‌పటేల్, విల్‌స్మీడ్, జోర్డాన్ థాంప్సన్, నజీబుల్లా జద్రాన్, జహీర్‌ఖాన్, ఫజల్ హక్; ఫరూకీ, బ్రాడ్లీ వీల్ బాస్‌డి లీడేలు తమ జట్టులో ఉన్నట్లు ముంబయి ఇండియన్స్ తన వెబ్‌లోప్రకటించింది. రిలయన్స్‌జియో ఎంఐ ఎమిరేట్స్ ఛైర్మన్ ఆకాష్ అంబాని 14 మంది ఆటగాళ్లను జట్టులోకి తీసుకోవడంపట్ల సంతోషించాడు. పొలార్డ్ ముంబై జట్టులో కీలక ప్లేయర్ అనిప్రశంసించాడు. పొలార్డ్ సేవలను ఎంఐ ఎమిరేట్స్‌లో నిలుపుకున్నందుకు చాలాఆనందంగా ఉందన్నాడు. ఎంఐ ఎమిరేట్స్‌జట్టుకు ఎంపికైన ఆటగాళ్లందరికీ సాదరస్వాగతం చెపుతున్నట్లుతెలిపాడు. అనుభవమున్న ప్లేయర్లు, యువప్రతిభావంతుతో జట్టుకు సమతూకం తెచ్చేలా పెట్టుబడులు పెట్టడమే ఎంఐ పద్ధతి అన్నాడు.

# డ్వేన్ బ్రావో రికార్డ్




**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌మాజీ ఆల్‌రౌండర్ డ్వేన్‌బ్రావో టి20 క్రికెట్‌లో సరికొత్త రికార్డు సృష్టించాడు. టి20 క్రికెట్‌లో 600 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా బ్రావో రికార్డుసాధించాడు. హండ్రెడ్ టోర్నమెంట్‌లో బ్రావో ఈ ఫీట్ అందుకున్నాడు. హండ్రెడ్‌లో నార్తరన్ సూపర్ ఛార్జర్స్‌కు ఆడుతున్న బ్రావో ఓవల్ ఇన్విజిబుల్స్‌తో మ్యాచ్‌లో శామ్‌కరన్‌ను ఔట్‌చేయడంద్వారా టి20ల్లో 600వ వికెట్ మార్క్ అందుకున్నాడు. సామ్‌కరన్‌ను ఔట్‌చేయగానే బ్రావో ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. డెత్ ఓవర్ల స్పెషలిస్టుగా పేరున్న బ్రావో టి20ల్లో 516 ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించాడు. కాగా మ్యాచ్‌లో ఓవరాల్‌గా 20 బంతులేసి 29 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసాడు. బ్రావో తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన రషీద్‌ఖాన్ 466 వికెట్లు, విండీస్‌కు చెందిన స్పిన్నర్ సునీల్‌నరైన్ 457 వికెట్లతో రెండుమూడుస్థానాల్లో ఉన్నారు. ఇక వెస్టిండీస్ క్రికెట్‌లో 2004నుంచి 2021 కాలంలో కీలక ఆల్‌రౌండర్‌గా ఉన్నాడు. 2012, 2016 టి20 ప్రపంచకప్‌ల్లో విండీస్ గెలుపులో డ్వేన్‌బ్రావో పాత్ర కీలకం. ఓవరాల్‌గా విండీస్ తరపున 40 టెస్టులు, 164 వన్డేలు, 91 టి20 మ్యాచ్‌లు ఆడాడు. 2018లో తొలిసారి అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మంట్‌ప్రకటించిన బ్రావో టి20 ప్రపంచకప్ 2020 దృష్ట్యా తన టి20లకు అందుబాటులో ఉంటానన ఇచెప్పి రిటైర్మెంట్‌ను వెనక్కితీసుకున్నాడు. తర్వాత టి20 ప్రపంచకప్‌లోభాగంగా 2021న నవంబరు ఆరోతేదీ ఆస్ట్రేలియాతో మ్యాచ్ అనంతరం బ్రావో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు.

# మంచిది..క్రికెట్ ఆడుకో...

## ఇన్‌స్టాలో పంత్‌కు ఘాటుగా స్పందించిన రౌతేలా



**ముంబయి:** టీమిండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓస్టోరీ పెట్టి డిలీట్‌చేయడం ఆసక్తిగా మారింది. ఒక బాలివుడ్ నటిని ఉద్దేశించే ఆ స్టోరి పెట్టి తొలగించాడని నెటిజన్లు చెపుతున్నారు. పదిని మిషాల్లోనే పంత్ ఆ స్టోరీని తొలగించినా అప్పటికే అది వైరల్‌గా మారింది. దీనిపై ఆ నటి కూడా ఘాటుగానే స్పందించింది. ఇంతకీ ఏంజరిగిందంటే బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా కద్దిరోజులక్రితం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మిష్టర్ ఆర్పీ అనే వ్యక్తి గతంలో తనని కలవడానికి చాలాకాలం ఎదురుచూశాడని చెప్పింది. నేను ఒకసారి వారణాసిలో షూటింగ్ ముగించుకుని ఢిల్లీచేరుకున్నానని, అక్కడ కూడా షూటింగ్ పూర్తయ్యాక రాత్రికి హోటల్‌కు చేరినట్లు చెప్పింది.

అప్పటికే ఆర్పీ అనే వ్యక్తి నన్ను కలవడంకోసం హోటల్ లాంజ్‌లో ఎదురుచూస్తున్నాడని, నేను అలసిపోవడంతో గదిలోకి వెళ్లి నిద్రలోకి వెళ్లిపోయానని, నిద్రలేచేసరికి 16నుంచి 17 మిస్డ్‌కాల్స్ ఉండటంతో బాధపడ్డా. నాకోసం ఒకరు ఎదురుచూస్తున్నా కలవలేకపోయానని అనుకున్నా తర్వాత కలుద్దాం అని చెప్పాను. ముంబయిలో ఆతడిని కలిసానని వెల్లడించింది. ఇదేవిషయమై రిషబ్‌పంత్ తన ఇన్‌స్టాలో కొందరు వ్యక్తులు ఇంటర్వ్యూల్లో పాపులారిటీకోసం అలా ఎలా అబద్ధాలు ఆడతారు. ఇది నిజంగా హాస్యాస్పదం. వాళ్లు ఫేమస్ అయ్యేందుకు ఇలా ప్రవర్తించడం బాధాకరం. అలాంటి వాళ్లను దేవుడు దీవించుకగాక అని పోస్టుచేసి కాసేపట్లోనే డిలీట్‌చేసాడు. అయితే ఊర్వశి ఘాటుగా స్పందించి తన ఇన్‌స్టాలో ఒక పోస్టు పెడుతూ ఛోటుభయ్యా నువ్వు క్రికెట్ ఆడుకోవాలి. నేనేం చిన్నపిల్లని కాదు. బాద్నాంచేయడానికి అంటూ ఘాటువ్యాఖ్యలుచేసింది.

# సెన్సెక్స్, నిఫ్టీల్లో లాభాల జోరు



**ముంబై, ఆగస్టు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లోనే ముగిసాయి. దీంతో వరుసగా నాలుగో వారం సూచీలు లాభాలను సాధించాయి. జనవరి తర్వాత ఇంత సుదీర్ఘంగా లాభాలు నమోదుకావడం ఇదే తొలిసారి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు ఒక గంట తర్వాత కోలుకుని లాభాల్లోకి మళ్లాయి. అక్కడి నుంచి ఓ పరిమిత శ్రేణిలో కదలాడుతూ చివరకు లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో 59,235.98 పాయింట్ల వద్ద ఆరంభమై చివరికి 130.18 పాయింట్లు పుంజుకొని 59,462.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 40.60 పాయింట్లు పుంజుకొని 17,699.60 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.65 వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్, ఎస్‌బిఐ, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, డాక్టర్ రెడ్డీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, మారుతి సుజుకి, ఎల్‌అండ్‌టి, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్ టెక్, కోటక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్ వంటి షేర్లు క్షీణించాయి. గ్రీవ్స్ కాటన్ కూడా జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో బలమైన కార్పొరేట్ ఫలితాలను ప్రకటించింది. దీంతో కంపెనీ షేర్లు ఓ దశలో 7.46 శాతం పెరిగి రూ.177.70 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరాయి. చివరికి 4.21 శాతం పెరిగి రూ.172.20 వద్ద నిలిచింది. పేజ్ ఇండస్ట్రీస్ షేరు 0.31శాతం పెరిగి రూ.49,162.35 వద్ద ముగిసింది.

# ఐపిఒకు బాలాజీ స్పెషాలిటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** బాలాజీ స్పెషాలిటీ కెమికల్స్ మార్కెట్ నియంత్రణా సంస్థ సెబీకి ఐపిఒ కోసం దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు శుక్రవారం ప్రాథమిక పత్రాలు సమర్పించింది. రూ.250 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు 2.6 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉన్నాయి. సమీకరించిన నిధుల్లో రూ.68 కోట్లను రుణాల చెల్లింపునకు, మరో రూ.119.5 కోట్లకు కార్పొరేట్ అవసరాలు సహా నిర్వహణ మూలధనం కింద వినియోగించనున్నారు. ఐపిఒకి ముందు ప్రీ-ప్లేస్‌మెంట్ ద్వారా రూ.50 కోట్లు సమీకరించే అవకాశం ఉందని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఇదే జరిగితే ఐపిఒ పరిమాణం తగ్గనుంది. బాలాజీ స్పెషాలిటీ కెమికల్స్‌ను సోలాపూర్ కేంద్రంగా 2010 లో ఏర్పాటు చేశారు. స్పెషాలిటీ కెమికల్స్, అగ్రో కెమికల్స్, ఫార్మాస్యూటికల్స్ రంగంలో ఉపయోగించే రసాయనాలను ఇది తయారు చేస్తుంటుంది. నంజింగ్ యూనియన్ కెమికల్ కంపెనీ లిమిటెడ్, కొరియా ఇండియా లిమిటెడ్, యుపిఎల్ లిమిటెడ్, డాక్టర్ రెడ్డీస్ లేబోరేటరీస్ లిమిటెడ్, ఆర్తీ డ్రగ్స్ ఈ కంపెనీ కీలక కస్టమర్లు. 2019-20 నుంచి 2021-22 మధ్య ఈ కంపెనీ కస్టమర్ల సంఖ్య 45 నుంచి 182కు పెరిగింది.




## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 115 |
| డ్రెస్డ్ | (Dressed) | 137 |
| విత్ స్కిన్ | (with skin) | 199 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 226 |

## భారత్‌లో చైనా స్మార్ట్‌ఫోన్లు బ్యాన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** వారం రోజుల క్రితం భారత ప్రభుత్వం రూ.12వేలలోపు చైనా ఫోన్‌లపై నిషేధం విధించబోతోంది అంటూ బ్లూమ్ బర్గ్ నివేదిక వెలుగులోకి వచ్చింది. అయితే తాజాగా ఆ కథనంపై కేంద్రం స్పందించినట్లు తెలుస్తోంది. బ్లూమ్ బర్గ్ రిపోర్ట్‌పై కేంద్రం స్పందించినట్లు సమాచారం. చైనా సంస్థలైన షావోమి, ఒప్పో, వివో ఫోన్‌లను భారత్‌లో అమ్మకుండా నిషేధం విధించే అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటి శాఖకు ఉన్నతాధికారులు చెప్పినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. వాస్తవానికి కేంద్రం రూ.12వేల లోపు ఫోన్‌లపై బ్యాన్ చేయాలని చర్చలు జరిపిన మాట నిజమేనని పేర్కొన్నాయి. కాకపోతే అవి చైనా ఫోన్‌లు కాదని, దేశీయ ఉత్పత్తి సంస్థలైన లావా, మైక్రోమ్యాక్స్‌తో పాటు ఇతర కంపెనీలని హైలెట్ చేశాయి. గత కొంతకాలంలో భారత్, చైనా సంస్థలపై ఓ కన్నేసింది. ఆ దేశానికి షోవోమీ, వివో, ఒప్పోలు దేశ చట్టాల్ని ఉల్లంఘించి మనీ లాండరింగ్‌కు పాల్పడినట్లు తేలింది. దీంతో సదరు సంస్థలపై ఇడి అధికారులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చైనా బ్రాండ్స్ అంటే మండిపడే కేంద్రం, చైనాకు చెందిన టిక్‌టాక్, పబ్జీతో పాటు వందల సంఖ్యలో యాప్స్‌ను బ్యాన్ చేసింది. తాజాగా పబ్జీకి ప్రత్యామ్నాయంగా వచ్చిన బిజిఎంఐని కూడా గూగుల్, ఆపిల్ స్టోర్ల నుంచి తొలగించాయి.




# నెమ్మదించిన పసిడి ధరలు

## వాణిజ్యం

**ముంబై, ఆగస్టు 12:** బంగారం ధరలు శుక్రవారం కాస్త నెమ్మదించి స్థిరంగా ఉన్నాయి. శుక్రవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 10 గ్రాముల బంగారం ధరలు దాదాపుగా ఫ్లాట్‌గా ఉన్నాయి. వచ్చేవారం మరో జంప్ ఉండొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తోన్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 48,850 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 53,290 రూపాయలుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర 47,350 రూపాయలుగా ఉండగా, 24క్యారెట్లు 51,650 రూపాయలుగా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల పసిడి ధర 47,550 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,870 రూపాయలుగా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల పసిడి ధర 47,350 రూపాయలుగా, 24 క్యారెట్ల పసిడి ధర 51,650 రూపాయలుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర 47,400 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,710 రూపాయలుగా ఉండగా, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల పసిడి ధర 47,350రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,650రూపాయలుగా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర 47,350 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,650 రూపాయలుగా నమోదైంది. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర 47,380 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,690 రూపాయలుగా నమోదు కాగా, వడోదరలో 22 క్యారెట్ల ధర 47,380 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,690రూపాయలుగా నమోదయ్యాయి. విజయవాడలో 22 క్యారెట్ల ధర 47,350 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,650 రూపాయలుగా నమోదైంది.



# శాంసంగ్ వారసుడికి కొరియా క్షమాభిక్ష

**సియోల్, ఆగస్టు 12:** లంచం కేసులో దోషిగా తేలి జైలు శిక్షను అనుభవిస్తున్న ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ వారసుడు లీ జే యాంగ్‌కు దక్షిణ కొరియా ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టనుంది. దీంతో మరో యేడాది జైలు శిక్ష మిగిలిఉండగానే జే యాంగ్‌కు కేసు నుంచి విముక్తి లభించనుంది. ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని జైల్లో ఉన్న వ్యాపార ప్రముఖులకు ఇలా కేసుల నుంచి విముక్తి కల్పించడం దక్షిణ కొరియాలో ఎప్పటి నుంచో కొనసాగుతోంది. వచ్చే సోమవారం దక్షిణ కొరియా లిబరేషన్ డేను పురస్కరించుకుని దాదాపు 1700 మంది దోషులకు అధ్యక్షుడు యూన్ సుక్ ఇయోల్ క్షమాభిక్షపెట్టనున్నారు. ఇందులో జే యాంగ్‌తో పాటు మరో ప్రముఖ వ్యాపారవేత్త షిన్ డోంగ్ బిన్, తదితర పారిశ్రామికవేత్తల పేర్లుఉన్నాయి. ఈ క్షమాభిక్షతో జే యాంగ్‌కు కేసు నుంచి విముక్తి లభించడమే కాకుండా, జైలు శిక్ష నేపథ్యంలో విధించిన ఉద్యోగపరమైనఆంక్షలు కూడా తొలగిపోనున్నాయి. దీంతో ఆయన తిరిగి కంపెనీ బోర్డులోకి వచ్చి పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టనున్నారు.



## డాబర్ చైర్మన్‌గా అమిత్ బర్మన్ గుడ్‌బై

**ముంబై, ఆగస్టు 12:** ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ దిగ్గజం డాబర్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ పదవికి అమిత్ బర్మన్ రాజీనామా చేశారు. నాన్-ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా ఉన్న మోహిత్ బర్మన్‌ను 5 సంవత్సరాల కాలానికి బోర్డు నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా నియమిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. దీంతో పాటు బోర్డు నాన్‌ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా సాకేత్ బర్మన్‌ను నియమిస్తున్నట్లు చెప్పింది. అయితే బర్మన్ నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కొనసాగుతారని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. డాబర్ చైర్మన్ అమిత్ బర్మన్ తన బాధ్యతల నుంచి వైదొలగినట్లు కంపెనీ బిఎస్‌ఇ ఫైలింగ్ ద్వారా తెలిపింది. ఆగస్టు 10 నుంచే ఆయన రాజీనామా అమల్లోకి వచ్చిందని, దీన్ని డైరెక్టర్ల బోర్డు ఆమోదించిందని ప్రకటించింది. అమిత్ బర్మన్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కంపెనీకి సేవలను కొనసాగిస్తారని తెలిపింది. 1999లో డాబర్ ఫుడ్స్ బాధ్యతలు స్వీకరించిన అమిత్ అనేక రకాల పొడులు, చట్నీలు ప్యాకేజ్డ్ ఫుడ్ జ్యూసలతో ఫుడ్స్ వ్యాపారాన్ని పరిచయం చేశారు. అయితే 2007లో డాబర్ ఇండియాలో కంపెనీ విలీనం కావడంతో ఆయన డాబర్ ఫుడ్స్ సిఇఒ పదవి నుంచి వైదొలగారు. ఆ తర్వాత డాబర్ ఇండియా లిమిటెడ్ వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు.




## టాటా కన్జ్యూమర్ నికర లాభం రూ.277కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ప్రైవేట్ రంగ దిగ్గజం టాటా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన ఏప్రిల్-జూన్‌లో నికర లాభం 38శాతం పెరిగి రూ.277 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ.200 కోట్లు మాత్రమే సాధించింది. వ్యయ నియంత్రణలు, ధరల పెంపు లాభాలు పుంజుకునేందుకు దోహదం చేసింది. మొత్తం ఆదాయం కూడా 11 శాతం పెరిగి రూ.3,327 కోట్లకు చేరింది. గత మొదటి త్రైమాసికంలో రూ.3,008 కోట్ల టర్నోవర్ ప్రకటించింది. ఆదాయంలో దేశీయ వాటా 9శాతం వృద్ధితో రూ.2,145 కోట్లకు చేరగా, అంతర్జాతీయ బిజినెస్ కూడా 9శాతం పెరిగి రూ.837 కోట్లకుచేరింది. నాన్‌బ్రాండెడ్ బిజినెస్ రూ.378 కోట్ల నుంచి రూ.352 కోట్లకు పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14